తెలుగు దినపత్రిక

సిరి

People's Voice వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

17-09-2026

గురువారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 219

PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక

సిరి People's Voice వార్తపత్రిక

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

epaper.siridaily.com

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575

వచ్చే ఎన్నికల్లో బీజేపీతో పొత్తు ఉండదు



- దామాషా ప్రకారం సీట్లు పెంచితే డీలిమిటేషన్‌కు మద్దతు
- జిందాల్ వర్సిటీలో బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఉపన్యాసం

2

పాలమూరు నీటి గోస తీర్చిన భగీరథుడు కేసీఆర్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పాలమూరు-రంగారెడ్డి పథకం నార్లాపూర్ పంపులు ప్రారంభించి మూడేళ్లు

2

కేసీఆర్ ఫామ్ హౌస్ భూములపై విచారణ



- కల్వకుంట్ల కుటుంబ ఆస్తులపై సర్వే నంబర్లతో సహా వెల్లడి
- ఫామ్ హౌస్ పరిధిలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్న సీఎం
- ప్రభుత్వ భూమిగా తేలితే పేదలకు పంచుతామని ప్రకటన

2



మేం చేసిన నేరమేంటి?!

రెస్కో ఉద్యోగుల పట్ల టీజీఎస్పీడీసీఎల్ వివక్ష

తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్

టీజీఎస్పీడీసీఎల్ లో మూడు దశాబ్దాలుగా సంస్థ పురోగతి కోసం శ్రమిస్తున్న కొందరు ఉద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. విద్యుత్ రంగంలో ఏళ్ల తరబడి రెగ్యులర్ సిబ్బందితో సమానంగా, అంతకంటే మిన్నగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ వీరిని మొదటి, రెండవ శ్రేణి కాదు కదా.. కనీసం మనుషులుగా కూడా చూడకుండా మూడవ శ్రేణి ఉద్యోగులుగా పరిగణిస్తుండటం తీవ్ర విస్మయానికి గురిచేస్తోంది. వీరిలో ఇంజనీరింగ్ డిగ్రీలు, పీజీలు చేసిన అర్హులైన నిపుణులు ఉన్నప్పటికీ, వారి విద్యార్హతలకు తగిన బాధ్యతలను అప్పగించి పనులు చేయించుకుంటున్న యాజమాన్యం.. వేతనాలు, సేవా నిబంధనల విషయానికి వచ్చేసరికి మాత్రం తీవ్ర వివక్ష ప్రదర్శిస్తోంది. చివరకు ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ ఉత్తర్వులు కూడా వీరి పాలిట శాపంగా మారి, కనీస వేతనాలు సైతం సక్రమంగా అందని దుస్థితి నెలకొంది.

జోగిపేట రెస్కో ప్రస్థానం.. 77 మంది న్యాయపోరాటం

ఉమ్మడి మెదక్ జిల్లాలో రైతుల భాగస్వామ్యంతో 1982లో సంజయ్ గ్రామీణ విద్యుత్తీకరణ సంస్థ (రెస్కో) ఏర్పాటైంది. సంగారెడ్డి జిల్లా జోగిపేట కేంద్రంగా 7 మండలాల్లో నిరంతర విద్యుత్ సేవలను అందించిన ఈ సంస్థను 2004లో అప్పటి ఏపీసీపీడీసీఎల్‌లో విలీనం చేశారు. జీవో నంబర్ 125 ద్వారా సంస్థ ఆస్తులను, కేవలం 88 మంది రెగ్యులర్ ఉద్యోగులను మాత్రమే సంస్థలోకి తీసుకుని.. దశాబ్దాలుగా శ్రమిస్తున్న కన్సాలిడేటెడ్ ఉద్యోగులను రోడ్డున పడేశారు. దీంతో 77 మంది ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం యాజమాన్యం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారికి యథావిధిగా వేతనాలు చెల్లించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు యాజమాన్యం సీఓఓ ఎంఎస్.నం.426 (తేదీ 31.01.2006) ద్వారా 77 మంది కన్సాలిడేటెడ్ ఉద్యోగులను విద్యుత్ సంస్థలో విలీనం చేస్తూ తప్పనిసరి పరిస్థితుల్లో ఉత్తర్వులు ఇచ్చింది.

మిగతా 2వ పేజీలో..

- 30 ఏళ్లుగా పనిచేస్తున్నా దక్కని గౌరవం
- ఇంజనీరింగ్ పనులు చేయించుకుంటూ మూడో శ్రేణి హోదా
- హైకోర్టు మొట్టికాయలతో 2006లో 77 మంది విలీనం
- 1993 కంటే ముందు చేరిన వారికి జీవో శాపం
- 2022 పీఆర్‌సీలో నిబంధనలకు విరుద్ధంగా మొండిచేయి
- ఆర్టీసియన్ల వేతనాలే ఇస్తూ కారుణ్య నియామకాల్లో కోత
- 77 మందిలో మిగిలింది కేవలం 35 మంది మాత్రమే
- మరణించిన వారి కుటుంబాలకు అందని అంత్యక్రియల ఖర్చులు
- సూపర్ న్యూమరీ సాకుతో కారుణ్య నియామకాలకు ఎగనామం
- ఆర్థిక భరోసా లేక రోడ్డున పడ్డ ఉద్యోగుల కుటుంబాలు



సిట్టింగ్ జడ్జితో విచారణకు మేము సిద్ధం

- రేవంత్ కుటుంబీకుల ఆస్తుల పెరుగుదలపై ఎంక్వైరీ జరగాలి
- మాజీ మంత్రి హరీష్ రావు

గజం భూమి ఎక్కువ ఉన్నా సరెండర్ చేస్తా

పాడుపుతోనే డిమాండ్‌ను దాటగలం




- ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రం
- రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా లక్ష్యం
- సీఐఐ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్‌లో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, సెప్టెంబర్ 16 :

విద్యుదుత్పత్తితోపాటు వినియోగాన్ని సమర్థవంతంగా తగ్గించడం ద్వారా కూడా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను అధిగమించవచ్చని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 'మనం ఉత్పత్తి చేసే విద్యుత్ యూనిట్ కంటే అవసరం లేకుండా పొదుపు చేసే విద్యుత్ యూనిటే చౌకైనది' అని పేర్కొన్నారు. ఇంధన సామర్థ్యాన్ని పర్యావరణ పరిరక్షణ అంశంగా కాక ఆర్థిక పోటీతత్వాన్ని పెంచే వ్యూహంగా చూడాలని సూచించారు. హెచ్ఐసీసీలో బుధవారం జరిగిన 25వ సీఐఐ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ 2026లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఇప్పటివరకు ఇంధన విధానాన్ని ప్రధానంగా సరఫరా కోణంలోనే చూశామన్నారు. ఎంత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది.. ఎంత బొగ్గు అందుబాటులో ఉంది.. ఎంత పునరుత్పాదక విద్యుత్‌ను జోడించగలం.. ఎంత ట్రాన్స్‌మిషన్ మౌలిక వసతులు అవసరం వంటి అంశాలపై దృష్టి పెట్టామని చెప్పారు. అయితే

మిగతా 3వ పేజీలో..



అనంత్ నాగ్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

- 2024 సంవత్సరానికి పురస్కారానికి ఎంపికైన ప్రముఖ నటుడు
- కన్నడ సినీ రంగంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న నటనా ప్రస్థానం
- కథానాయకుడిగా, సహాయ నటుడిగా విభిన్న పాత్రల్లో గుర్తింపు
- తెలుగు సహా ఇతర భాషల చిత్రాల్లోనూ నటించిన అనంత్ నాగ్
- సుదీర్ఘ సినీ సేవలకు ప్రతిష్ఠాత్మక గౌరవం

7

అప్పుడు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?



- హరీష్‌రావుపై మంత్రి పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు
- పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్‌వోసీ ఆరోపణ
- గంగుల విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్
- 22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములు



మేడిగడ్డ బ్యారేజీకి పోటెత్తిన వరద

- 1.08 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల
- 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న అధికారులు

3

కేసీఆర్ ఫామ్ హౌస్ భూములపై విచారణ

హైదరాబాద్, సెప్టెంబర్ 16 :

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ పరిధిలోని భూములపై సమగ్ర విచారణకు సీఎం రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ వేదికగా ఈ సంచలన ప్రకటన చేసిన సీఎం.. కేసీఆర్ ఫామ్ హౌస్ ఆధీనంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఒకవేళ సకాలంలో విచారణ పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులు, మంత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విపరీతంగా ఆస్తులు కూడబెట్టారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబం పేరు మీద ఎక్కడెక్కడ, ఎన్ని ఎకరాల స్థిరాస్తులు ఉన్నాయో సర్వే నంబర్లతో సహా సభలో చదివి వినిపించారు. కేసీఆర్ దంపతులకు 27 ఎకరాలు ఉండాల్సి ఉండగా ఏకంగా 67 ఎకరాల భూమి ఉందని తెలిపారు. కేటీఆర్ కుటుంబంలో నలుగురి పేరు మీద 123 ఎకరాల భూములు ఉన్నాయని వెల్లడించారు. ఇందులో కేటీఆర్ పేరు మీద 49.5 ఎకరాలు, ఆయన భార్య శైలిమ పేరు మీద 17.5 ఎకరాలు, అలేఖ్య పేరు మీద 9.38 ఎకరాలు, హిమాన్ష్ పేరు మీద 46.3 ఎకరాల భూమి ఉందని పేర్కొన్నారు. ఉద్యమాన్ని, ధరణిని అడ్డంపెట్టుకుని భారీగా దోపిడీ చేశారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఫామ్ హౌస్ పరిధిలో దాదాపు 340 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అసలు ఆ ఫామ్ హౌస్ భూమి కథేంటో తేల్చాలని ఇప్పుడే కలెక్టర్‌ను ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్‌కు తక్షణమే నోటీసులు ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అధికారుల విచారణలో అది ప్రభుత్వ భూమిగా తేలితే, ఆ భూమినంతటినీ పేదలకు పంచుతామని ఆయన స్పష్టం చేశారు. హరీష్ రావు.. ఫాం హౌస్ రంగనాయక సాగర్ దగ్గర ఉందని.. హరీష్ రావు తన ఫాం హౌస్ కు స్పెషల్ గా రోడ్డు వేయించుకున్నాడని చెప్పారు. 10 ఎకరాల ఇరిగేషన్ భూమిని సుడాకు హరీశ్ బదిలీ చేయించాడని సీఎం రేవంత్ చెప్పారు. 9 జిల్లాలు, 24 మండలాలు, 31 గ్రామాల్లో కేసీఆర్ ఫ్యామిలీకి 440 ఎకరాల భూమి ఉందని సీఎం ప్రకటించారు. సిద్దిపేట మున్సిపాలిటీ నిధులతో హరీశ్ రావు ఫాంహౌస్ కు రోడ్లు వేయించుకున్నాడని ఆరోపించారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఫ్యామిలీకి షాబాద్ లో 47 ఎకరాలు ఉన్నాయని సీఎం చెప్పారు. ఇందులో 11.5 ఎకరాల ఇనాం భూములు తీసుకున్నారని.. ఇనాం భూములు జగదీశ్వర్ రెడ్డికి ఎలా పట్టా అయిందని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తిమ్మాపూర్ లో 77 ఎకరాల భూదాన్ భూమి ఉందని సీఎం చెప్పారు. 77 ఎకరాల భూదాన్ భూమి ప్రైవేట్ వ్యక్తుల పేరు పైకి వెళ్లిందని, అసలు భూదాన్ భూములు ఎలా పట్టా చేశారని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. 77 భూదాన్ భూములపై మాట్లాడితే సబిత తనను విమర్శిస్తోందని.. బహదూర్ పుర, తిమ్మాపూర్ భూములపై విచారణ జరగాలని సీఎం అభిప్రాయపడ్డారు. గోల్డ్ స్టోన్ ప్రసాద్ ఎవరికి బంధువని సీఎం ప్రశ్నించారు. వట్టినాగులపల్లిలో శ్రీనివాసరావు కబ్జాలను బయటపెడతానని సీఎం స్పష్టం చేశారు. భూపాలపల్లిలో 106 ఎకరాల ఫారెస్ట్ భూములు తొలగించి రిజిస్ట్రేషన్ చేశారని సీఎం వివరించారు. గండ్ర వెంకట రమణా పేరుతో 106 ఎకరాల ఫారెస్ట్ భూమి రిజిస్ట్రేషన్ అయి ఉందని చెప్పారు. నెలిమలి గ్రామంలో 13 వందల ఎకరాల భూమి బీఆర్ఎస్ వ్యక్తి పట్టా చేసుకున్నాడని సీఎం బయటపెట్టారు. సిరిసిల్లలో 8 వేల ఎకరాల ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు మారాయని, 8 వేల ఎకరాలు బీఆర్ఎస్ నేతల పేరుపైకి మార్చుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. హరీష్‌రావు పేరు మీద 27 ఎకరాలు, ఆయన భార్య పేరు మీద 8 ఎకరాల భూమి ఉందని సీఎం చెప్పారు. కవిత ఫ్యామిలీకి 37 ఎకరాల

సిట్టింగ్ జడ్జితో విచారణకు మేము సిద్ధం

హైదరాబాద్, సెప్టెంబర్ 16:

'మీ హయాంలో ఏం అవకతవకలు జరిగినయో.. మా హయాంలో ఏం జరిగినయో మొత్తం మేం విచారణకు సిద్ధం. సుప్రీంకోర్టు జడ్జితో చేయిద్దామా ? హైకోర్టు సిట్టింగ్ జడ్జితో చేయిద్దామా రేవంత్ రెడ్డి' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్ లో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమిటీలంటూ కాలయాపన చేస్తున్న సీఎం తన సొంత ఇల్లు విషయంలో మాత్రం ఎలాంటి కమిటీలు వేయకుండా ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపించారు. కేటీఆర్ మీద, తన మీద, బీఆర్ఎస్ నాయకుల మీద ఎన్ని ఆరోపణలు చేసినా తాము విచారణకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ధరణి మొదలుకుని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 2023 డిసెంబర్ 7 నుంచి నేటి వరకు 'భూభారతి' వరకు జరిగిన ప్రతి అవకతవకపై సమగ్ర విచారణ జరిపించుకుందామని సవాల్ విసిరారు.

రేవంత్ కుటుంబం ఆస్తులపై విచారణ జరగాలి

తమ ఆస్తులతోపాటు రేవంత్ రెడ్డి, ఆయన తమ్ముళ్ల ఆస్తులు ఎలా పెరిగినాయనే దానిపై కూడా సిట్టింగ్ జడ్జితో ఎంక్వైరీకి సిద్ధమా అని హరీశ్ రావు సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి కుటుంబానికి ఏకంగా 308 ఎకరాల భూమి ఉందని తమకు సమాచారం వచ్చిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి భూమి పక్కనే ఓఆర్ఆర్ అలైన్మెంట్, బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు కూడా వచ్చాయని పేర్కొన్న ఆయన ఫ్యూచర్ సిటీ చుట్టూ, ఇతర ప్రాంతాల్లో ఉన్న భూముల వివరాలన్నింటినీ సేకరిస్తున్నామని స్పష్టం చేశారు.

అప్పుడు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?

హైదరాబాద్, సెప్టెంబర్ 16 :

మాజీ మంత్రి హరీష్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు తన మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని హరీష్‌రావును ప్రశ్నించారు. అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది అని అడిగారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌వోసీ ఇచ్చిందన్న హరీష్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అంటూ ఆ విషయం హరీష్‌రావుకు తెలియదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్‌వోసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాపై నా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

మేం చేసిన నేరమేంటి?!

2022 పీఆర్‌సీలో వింత వాదన..

1993 అక్టోబర్ 25 కంటే ముందు చేరిన ఉద్యోగుల అర్హతలకు అనుగుణంగా పే, స్కేల్ వర్తింపజేసే ప్రభుత్వ వెసులుబాటును వినియోగించుకుని 2010లో 27 మంది ఉద్యోగులకు పే, డీఏ, హెచ్ఆర్ఏ మంజూరయ్యాయి. వీరికి 2014, 2018 పీఆర్‌సీలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లింపులు జరిగాయి. కానీ 2022 పీఆర్‌సీకి వచ్చేసరికి అధికారులు వింత వైఖరిని ప్రదర్శించారు. 2022లో కొత్తగా రిక్రూట్ అయిన జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ ఆపరేటర్ల (జాకో) వేతనం కంటే, 29 ఏళ్లుగా పనిచేస్తున్న ఈ సీనియర్ ఉద్యోగుల పే ఎక్కువగా ఉందన్న అర్థంపర్థం లేని సాకుతో 2022 పీఆర్‌సీ ప్రయోజనాలను నిలిపివేశారు. 1993 కంటే ముందే సర్వీసులో చేరిన సీనియర్లకు, నిన్నగాక మొన్న చేరిన జాకోలతో ముడిపెట్టి పే, డీఏలను ఆపేయడం అధికారుల కక్షసాధింపు చర్యలకు అద్దం పడుతోంది.

ఆర్టీసియన్ల వేతనాలు.. తీరని దగా

మరోవైపు 2017లో రాష్ట్రవ్యాప్తంగా 22 వేల మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులను ఆర్టీసియన్లుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, అందులోనూ ఈ రెస్కో ఉద్యోగులకు అన్యాయమే జరిగింది. అప్పటికే 15 ఏళ్ల ముందే విద్యుత్ సంస్థలో విలీనమైన వీరిని ప్రత్యేక కేటగిరీగా గుర్తించాల్సింది పోయి.. పే, డీఏ పొందుతున్న వారికి ఆర్టీసియన్ హోదా ఇవ్వలేమని, మిగిలిన 50 మందికి కేవలం ఆర్టీసియన్ల జీతాలు మాత్రమే ఇస్తామని యాజమాన్యం తేల్చి చెప్పింది.కార్మిక సంఘాలు ఎన్నిసార్లు విన్నవించినా రెస్కో ఉద్యోగులకు అధికారిక ఆర్టీసియన్ గుర్తింపు ఇవ్వకుండా, కేవలం ఆ వేతన విధానాన్ని మాత్రమే అడాప్ట్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.బాధ్యతల విషయంలో మాత్రం రెస్కో సబ్‌ఇంజనీర్లకు ఇన్‌చార్జ్ ఏఈలుగా కీలక అధికారాలు కట్టబెట్టి పనులు చేయించుకోవడం , హక్కుల విషయంలో అసంబద్ధ వైఖరిని ప్రదర్శించడం టీజీఎస్పీడీసీఎల్ అధికారుల ద్వంద్వ నీతిని తెలియజేస్తోంది.

కారుణ్య నియామకాలకు ఎగనామం..

రెస్కో నుంచి వచ్చిన 77 మంది ఉద్యోగుల్లో ఇప్పటికే 37 విధుల్లో లేరు. ఇందులో కొందరు పదవీవిరమణ చేయగా, మరికొంతమంది వివిధ కారణాలతో సర్వీసులో ఉండగానే తనువు చాలించారు. అయితే ఒక ఉద్యోగి మరణిస్తే సంస్థ లాంఛనంగా అందించాల్సిన అంత్యక్రియల ఖర్చులను సైతం 90 శాతం మందికి ఉద్యోగులకు ఇవ్వకపోవడం వీరిపట్ల సంస్థ వ్యవహరిస్తున్న నిరంకుశ వైఖరికి నిదర్శనం.ఆర్టీసియన్ల తరహాలో వీరికి కారుణ్య నియామకాలు వర్తింపజేయాలని కోరితే.. రెస్కో రెగ్యులర్ ఉద్యోగులను సూపర్ న్యూమరీ పోస్టుల్లో తీసుకున్నామని, కాబట్టి కన్సాలిడేటెడ్ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు వర్తించవంటూ యాజమాన్యం తప్పించుకుంటోంది. వాస్తవానికి వీరు జీవో 125 కింద కాకుండా, హైకోర్టు ఉత్తర్వులతో ప్రత్యేకంగా విలీనమైనప్పటికీ.. పాత రెస్కో నిబంధనలను అడ్డుపెట్టుకుని ఉద్యోగుల కుటుంబాలకు ఉపాధి లేకుండా చేయడం గర్హనీయం.

మిగిలింది 35 మందే..

ఒకప్పుడు 77 మంది ఉన్న ఈ విభాగంలో పదవీ విరమణలు, మరణాల తర్వాత ప్రస్తుతం మిగిలింది కేవలం 35 మంది మాత్రమే. వీరిలో పే, డీఏ పొందుతున్న వారు 10 మంది కాగా, ఆర్టీసియన్ల వేతనాలు తీసుకుంటున్న వారు 25 మంది ఉన్నారు. ఉద్యోగి మరణిస్తే కుటుంబంలో ఎవరికీ ఉద్యోగం రాకపోవడంతో ఇప్పటికే ఎన్నో కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఊళ్లు విడిచి వలసబాట పట్టాయి. ముప్పై ఏళ్లుగా విద్యుత్ సంస్థకు రక్తం ధారపోసిన తమను ఇకనైనా మనుషులుగా గుర్తించి.. 2022 పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని, మరణించిన వారి కుటుంబాలకు ఆర్టీసియన్ల మాదిరిగానే కారుణ్య నియామకాలు కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వాలని బాధితులు యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీతో పొత్తు ఉండదు

సోనిపట్(హర్యానా), సెప్టెంబర్ 16 :

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో (2028) బీఆర్ఎస్ పార్టీ బీజేపీతో ఎలాంటి పొత్తు పెట్టుకోదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సోనిపట్ (హర్యానా)లోని ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలో ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్: ది స్టోరీ ఆఫ్ ఎ స్టార్టప్ స్టేట్ అనే అంశంపై ఆయన బుధవారం ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని రాజకీయాలు, పాలన, సాంకేతికత తదితర అంశాలపై వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకునే అవకాశం ఉందా అని ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు కేటీఆర్ పైవిధంగా స్పందించారు. డీలిమిటేషన్ పై మాట్లాడుతూ మొత్తం లోక్‌సభ స్థానాల సంఖ్యను దేశవ్యాప్తంగా దామాషా ప్రకారం పెంచితే డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వడంలో తమ పార్టీకి ఎలాంటి అభ్యంతరం ఉండదని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం ప్రాతినిధ్యం ఉందని తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), సాంకేతిక మార్పులపై ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రతి పెద్ద సాంకేతిక పరివర్తన సమయంలోనూ ఆందోళనలు వ్యక్తమయ్యాయని కేటీఆర్ అన్నారు. ప్రతి సాంకేతిక మార్పును ప్రశ్నించారు.. ఏఐ విషయంలోనూ అదే జరుగుతోంది. మనం దాన్ని స్వీకరించి ముందుకు సాగాలి అని సూచించారు. నిర్దిష్టత, అవకాశాలు అనే రెండు కాన్సెప్ట్‌ల ద్వారా తెలంగాణ అభివృద్ధి నమూనాను ఆయన వివరించారు. మౌలిక వసతులు, విశ్వసనీయమైన ప్రజా సేవల ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఒక నిర్దిష్టమైన వాతావరణం కల్పించడంతోపాటు ఇన్నోవేషన్, వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తూ ఒక ఇకోసిస్టమ్‌ను సృష్టించి, కొత్త అవకాశాలకు అనుకూలమైన వాతావరణాన్ని కూడా నిర్మించాలని అన్నారు. ఈ సందర్భంగా సాగునీరు, వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాల్లో తెలంగాణ చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి కేటీఆర్ వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రస్తావిస్తూ కరవు ప్రభావిత తెలంగాణ ప్రాంతాలకు గోదావరి జలాలను ఎలా తరలించాలనే చారిత్రక సవాలుకు ఇంజినీరింగ్ పరిష్కారం ఈ ప్రాజెక్టు అని అభివర్ణించారు. తెలంగాణలో ధాన్యం(వరి) ఉత్పత్తి 201415లో సుమారు 44.4 లక్షల టన్నులు ఉంటే 202324లో అది 168.8 లక్షల టన్నులకు పెరిగిందని కేటీఆర్ తెలిపారు. ఇన్నోవేషన్ ఇకోసిస్టం గురించి మాట్లాడుతూ టీహబ్, వీహబ్, టీవర్క్స్, టాస్క్ వంటి సంస్థల పాత్రను వివరించారు. వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, మహిళలకు అవకాశాలు కల్పించడం, నమూనా రూపకల్పన, హార్డ్‌వేర్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడం, యువతను పరిశ్రమలతో అనుసంధానం చేయడంలో వీటి పాత్రను వివరించారు. ఇంక్యుబేషన్, నమూనా రూపకల్పన నుంచి మార్కెట్‌కు సిద్ధమైన సంస్థగా ఎదిగిన స్కైరూట్‌ను తెలంగాణ ఇన్నోవేషన్ వ్యవస్థకు ఉదాహరణగా కేటీఆర్ ప్రస్తావించారు. పరిమితులను సమస్యలుగా చూడకుండా నిరంతరం నేర్చుకోవడం, మెరుగుపడటం, వాటిని అమలు చేయడంపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ముఖాముఖిలో రాజకీయాలు, ప్రజా విధానాలు, డీలిమిటేషన్, కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై విద్యార్థులు పలు ప్రశ్నలు అడిగారు.. వాటికి కేటీఆర్ ఇచ్చిన సమాధానాలకు ప్రశంసలు వెల్లువెత్తాయి. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరించే అవకాశం కల్పించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు ప్రోత్సహించండి

హైదరాబాద్, సెప్టెంబర్ 16 :

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా సింగపూర్ కంపెనీలను ప్రోత్సహించాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని కోరారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్‌కు ఉన్న సాంకేతిక, పారిశ్రామిక అనుభవాన్ని తెలంగాణతో అనుసంధానించి రాష్ట్రంలో ఫ్యాబ్ పరిశ్రమలతోపాటు అనుబంధ పరిశ్రమలు, సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేసేలా సింగపూర్ కంపెనీల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ అండ్ ట్రేడ్ శాశ్వత కార్యదర్శి ఆగస్టిన్ లీ నేతృత్వంలోని ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్‌బాబుతో సచివాలయంలో బుధవారం సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను వివరించారు. హై వాల్యూ ఇండస్ట్రీస్, ఆర్ అండ్ డీ, టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. ఐటీ/ఐటీఈఎస్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, లైఫ్‌సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, గ్రీన్ టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీ, లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్ అండ్ డీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్ కంపెనీలకు విస్తృత అవకాశాలున్నాయన్నారు. ఆ మేరకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, అవకాశాలపై అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026'లో సింగపూర్ ప్రభుత్వం, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొనేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీజీఐఐసీ ఎండీ శశాంక, సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, ఇండియా డైరెక్టరేట్ డైరెక్టర్ జీన్ యీ, సౌత్ ఏషియా ఎంటర్‌ప్రైజ్ డైరెక్టర్ ఆట్రీ టూన్ తదితరులు పాల్గొన్నారు.



ధరణిని అడ్డం పెట్టుకున్నారు.. పట్టాలు చేసుకున్నారు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 :

ధరణిని అడ్డం పెట్టుకుని భూదాన భూములను పట్టా చేసుకున్నారు అని బీఆర్ఎస్ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. శాసనసభలో బుధవారం ఆయన భూముల అక్రమ పట్టాలు, అసెంబ్లీ సమావేశాల మొదటి రోజు జరిగిన సంఘటనలపై మాట్లాడారు. గత ప్రభుత్వంలో అటవీ భూముల నుండి 106 ఎకరాల భూమి గండ్రకు అప్పగించారని, ఈ విషయంలో కలెక్టర్‌ను సుప్రీంకోర్టు తిట్టింది చెప్పారు. సిరిసిల్లలో ఎనిమిది వేల అసైన్డ్ భూములు బదలాయించారన్నారు. సందీప్ ధూను కలెక్టర్‌గా వేస్తే రెండు వేల ఎకరాలు బయటకు తీశారన్నారు. మైహోమ్ రామేశ్వర రావుకు ఎయిర్‌పోర్టుకు అనుకుని 2647 ఎకరాల భూమిని కట్టబెట్టారని ఆరోపించారు. ప్రజల సొమ్ము ఇలా కొల్లగొడతారా అని ప్రశ్నించారు. కాప్రాలో అవేక్యు ప్రాపర్టీ అని నమస్తే తెలంగాణలో రాయించారని, తర్వాత ధరణి తెచ్చి మేల్లచెరువులో భూదాన్ భూములు లాక్కుందని, మైహోమ్ 113 ఎకరాలు సిమెంట్ ఫ్యాక్టరీకి వాడుకుంటున్నారని చెప్పారు. అసైన్డ్ భూములు.. వక్ఫ్ భూములు అన్నీ మై హోమ్ వాళ్ళు లాక్కోవచ్చా అని ప్రశ్నించారు. భూములు ఎక్కడ కనిపించినా గద్దల లెక్క వాలిపోయారు.. లక్ష కోట్ల భూములు లాక్కున్నారు.. ఈ చర్చ రాకుండా ఉండాలనే సభలో గందరగోళం చేయాలని చూశారని సీఎం బీఆర్ఎస్ సభ్యులపై విమర్శలు గుప్పించారు. ఆడబిడ్డలను అడ్డంపెట్టుకుని అడ్డుకోవాలి అనుకున్నారు.. శిశుపాలునికి కూడా వంద తప్పులు చేస్తేనే శిక్ష పడింది.. ఎవరికి అయినా సమయం వస్తుంది.. అప్పుడే శిక్ష పడుతుంది అన్నారు. 22ఎను అడ్డంపెట్టుకుని తమపై నిందలు వేయాలని చూశారు.. తాము అన్నీ బయటపెడుతున్నామన్నారు. సంగారెడ్డిలో భూముల చిట్టా కూడా బయటపెడతా అన్నారు. ఇలాంటి వాళ్లను మనం క్షమిస్తే మనల్ని భవిష్యత్ తరాలు క్షమించవు అని సీఎం అన్నారు. వీటన్నింటిపై సిట్ విచారణకు సిఫార్సు చేస్తున్నానన్నారు. సామాన్య ప్రజల సమస్య పరిష్కారం అయ్యేలా కమిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

చరిత్ర కొంతమందిని ఎప్పుడూ క్షమించదు

గతంలో తప్పిదాలపై చర్చ జరిగితేనే భవిష్యత్తులో పొరపాట్లు సరిదిద్దుకోవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ప్రతిపక్షం గతంలో జరిగిన తప్పులను చర్చించకూడదని సభ నుంచి బయటకు వెళ్లిందన్నారు. విద్యుత్ కొరత రావాలి అని కొందరు క్షుద్ర పూజలు చేశారు ఇది కూడా సభలో చర్చకు వస్తుంది అని భయపడ్డారు.. తమ ప్రభుత్వానికి ప్రతీ ఆడబిడ్డ సమానమే.. సామాన్య మహిళలు అయినా గౌరవంగా చూసుకుంటాం.. కొంతమంది ప్రతిపక్ష నాయకులు వికృత చేష్టలతో వ్యవహరించారు అని అన్నారు. స్పీకర్‌గా ఒకరిని ఆమోదం పొందిన తరవాత అందరికీ సమాన హక్కులు కాపాడే పని చేస్తారని, అలాంటి చైర్‌ను కాపాడుకోవడానికి గత ప్రభుత్వం కమిటీ వేసి రూల్స్ రాసుకున్నారని తెలిపారు. శాసనసభ నిర్వహించడానికి ప్రొసీజర్ సిద్ధం చేసింది గత ప్రభుత్వమేనన్నారు. నినాదాలతో ఉన్న డ్రెస్ వేసుకుని రావద్దని సభ ఆమోదం చేసింది హరీష్ మంత్రిగా ఉన్నప్పుడేనన్నారు. పోలీసు అధికారులు వాళ్ళ డ్యూటీ వాళ్ళు చేస్తారు..స్పీకర్ ఆదేశాలు అమలు చేస్తారు.. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కూడా నల్ల చొక్కాతో వచ్చారు కదా అంటున్నారు.. నినాదాలతో కూడిన టి షర్ట్ వేసుకుని రావద్దు అని స్పీకర్ ఆదేశిస్తే అనుమతించరు.. పార్లమెంటు నిబంధనలు అక్కడ.. అసెంబ్లీలో నిబంధనలు ఇక్కడ అమలు చేస్తారు అని సీఎం స్పష్టం చేశారు.పోడియం లోపలికి వస్తే సభ్యుడు సస్పెండ్ అయినట్టే అని వారు చట్టం చేశారు.. కానీ మీరు గౌరవంగా క్షమించారు.. సభలో మైక్ ఇచ్చారు.. సభలో సభ్యులను, సభ బయట స్పీకర్‌ను దూషించారు.. సభలోకి వచ్చాకా మార్పు వచ్చి ఉంటుందేమో అని మైక్ ఇచ్చారు.. అప్పుడు కూడా అలాగే చేశారు.. అందుకే మీరు సస్పెండ్ చేశారు అని స్పీకర్‌నుద్దేశించి సీఎం అన్నారు.

పాలమూరు నీటి గోస తీర్చిన భగీరథుడు కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 16 :

ఉమ్మడి పాలనలో కరవు, వలసలకు నిలయంగా ఉన్న పాలమూరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే దిశగా నాటి కేసీఆర్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం నార్లాపూర్ పంపులను ప్రారంభించి నేటికి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన ఈమేరకు స్పందించారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చడం ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. పాలమూరు ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కేసీఆర్ పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు.

ఈ ప్రాజెక్టు ద్వారా మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ జిల్లాల్లోని ప్రాంతాలకు సాగునీరు అందించడంతోపాటు తాగునీటి అవసరాలను తీర్చాలని ప్రణాళిక రూపొందించినట్లు అధికారిక ప్రాజెక్

పొదుపుతోనే డిమాండ్‌ను దాటగలం

మొదటిపేజీ తరువాయి

మన ముందే మరో విద్యుత్ కేంద్రం ఉందని, దానికి పొగ గొట్టం, బొగ్గు గని, భూమి, కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్ అవసరం లేదని, అదే ఇంధన సామర్థ్యమని వివరించారు. మెరుగైన మోటర్లు, సమర్థవంతమైన శీతలీకరణ వ్యవస్థలు, ఇంధన సామర్థ్య భవనాలు, మెరుగైన పారిశ్రామిక ప్రక్రియలు, స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించవచ్చన్నారు. ప్రతి మెగావాట్ విద్యుత్ డిమాండ్‌ను శాశ్వతంగా తగ్గించగలిగితే మొత్తం విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంలో భవిష్యత్తులో విద్యుత్ అవసరం మరింత పెరుగుతుందని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు, తయారీ రంగం, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతోపాటు ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నందున అభివృద్ధి వేగాన్ని తగ్గించడం పరిష్కారం కాదని, ప్రతి యూనిట్ విద్యుత్తుతో మరింత ఆర్థిక కార్యకలాపాలను సాధించడమే పరిష్కారమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పారిశ్రామిక సంస్థలు తక్కువ విద్యుత్ వినియోగిస్తే వాటి నిర్వహణ వ్యయం తగ్గుతుందన్నారు. తెలంగాణలో పీక్ విద్యుత్ డిమాండ్ తగ్గితే ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. దేశానికి ఇంధన భద్రత పెరగడంతోపాటు పర్యావరణంపై ప్రతికూల ప్రభావం, ఉద్గారాలు తగ్గుతాయని వివరించారు. ఇంధన సామర్థ్యం వ్యాపార సంస్థల నిర్వహణ వ్యయాలను తగ్గించడంతోపాటు వనరుల ఉత్పాదకతను పెంచుతుందని చెప్పారు. గొప్ప ఆవిష్కరణలు ఎప్పుడూ ప్రయోగశాలల్లోనే జరగాల్సిన అవసరం లేదన్నారు.



ఒక పరిశ్రమలో విజయవంతమైన సాంకేతికత మరో పరిశ్రమకు ఉపయోగపడుతుందని చెప్పారు. సిమెంట్ పరిశ్రమలో పరిష్కరించిన సమస్య ఉక్కు పరిశ్రమకు ఉపయోగపడవచ్చని, పేపర్ మిల్లులో అమలు చేసిన ఇంధన సామర్థ్య విధానం ఇతర రంగాలకు ఆదర్శంగా నిలవవచ్చని అన్నారు. తదుపరి కొత్త సాంకేతికత ఏమిటి అనే ప్రశ్నతోపాటు ఇప్పటికే ఏది విజయవంతంగా పనిచేస్తోంది.. దాన్ని ఎంత వేగంగా విస్తరించగలం అనే ప్రశ్న కూడా ఉండాలి అని ఆయన సూచించారు. భారత్‌లో మంచి పైలట్ ప్రాజెక్టులకు కొరత లేదని, ఒక కర్మాగారంలో విజయవంతమైన ప్రయోగాన్ని వంద కర్మాగారాలకు విస్తరించడమే అసలు సవాలని అన్నారు.

ఏఐతో ఇంధన వినియోగంలో సమర్థత

ఇంధన సామర్థ్యంలో తదుపరి తరం సాంకేతికతలు కీలక పాత్ర పోషించనున్నాయని డిప్యూటీ సీఎం అన్నారు. పునరుత్పాదక ఇంధనం, విద్యుదీకరణ, డిజిటలైజేషన్, స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌తోపాటు కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతికతలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. సెన్సర్ల ద్వారా ఎక్కడ విద్యుత్ వృథా అవుతుందో గుర్తించవచ్చని, డిజిటల్ వ్యవస్థలతో పారిశ్రామిక ప్రక్రియలను నిరంతరం మెరుగుపరచవచ్చని చెప్పారు. మానవ ఆపరేటర్లు గుర్తించలేని నమూనాలను కూడా కృత్రిమ మేధస్సు గుర్తించగలదన్నారు. భవిష్యత్తులో కర్మాగారాలు విద్యుత్ వినియోగదారులుగానే కాక విద్యుత్ వ్యవస్థలో చురుకైన భాగస్వాములుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ఇంధన సామర్థ్యం విషయంలో పరిశ్రమలకు మూడు సూచనలు చేశారు. ఇంధన వినియోగాన్ని కొలవకుండా వ్యవస్థాగత మార్పులు చేయడం సాధ్యం కాదని, అందుకే దీనిని ఏడాదికోసారి నిర్వహించే ఆడిట్‌గా కాక నిరంతర పర్యవేక్షణ ప్రక్రియగా మార్చాలని స్పష్టం చేశారు. అలాగే, ఒక పరిశ్రమలో విజయవంతమైన పొదుపు విధానాలను ఇతర వందలాది సంస్థలు నేర్చుకుని అమలు చేసేలా అనుభవాల మార్పిడికి అనువైన వ్యవస్థను రూపొందించాలని పిలుపునిచ్చారు. దీంతోపాటు ప్రభుత్వం, ఆర్థిక, విద్య, సాంకేతిక సంస్థలు పరిశ్రమలతో కలిసి పనిచేస్తూ వాణిజ్యపరంగా లభ్ది చేకూర్చే ఉత్తమ సాంకేతికతలను విస్తృత స్థాయిలో అన్ని సంస్థలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

తెలంగాణకు అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు

తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని, అత్యుత్తమ అంతర్జాతీయ విమానాశ్రయం, మెరుగైన రహదారులు, ఔటర్ రింగ్ రోడ్, శక్తి, ప్రతిభ, అనుకూల వాతావరణంతోపాటు శాంతిభద్రతలు రాష్ట్రానికి బలమైన అంశాలని పేర్కొన్నారు. తెలంగాణ స్నేహపూర్వక, పారిశ్రామిక అనుకూల రాష్ట్రంగా ఉందన్నారు. పెట్టుబడిదారులను ప్రభుత్వం సంపద సృష్టికర్తలుగా భావిస్తోందన్నారు. కలిసి ఎదగడానికి తెలంగాణ రాష్ట్రానికి సంపద సృష్టికర్తలందరికీ స్వాగతం పలుకుతున్నాం అని భట్టి అన్నారు.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ

తెలంగాణ.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ రంగంతోపాటు అన్ని ఇతర రంగాలను కూడా ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక వసతులు, ఇంధన రంగం తదితర అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

ఈ ఏడాది కూడా డిసెంబర్‌లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. మీ అందరూ గ్లోబల్ సమ్మిట్‌కు తప్పకుండా హాజరై తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కావాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల ప్రతినిధులు, పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. ప్రజలకు, పరిశ్రమలకు మరింత విద్యుత్ అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రతి యూనిట్ విద్యుత్‌తో మరింత ఫలితాన్ని సాధించాలన్నారు. మరింత ఉత్పత్తి చేయాలి.. మరింత అభివృద్ధి చెందాలి.. వృథాను తగ్గించాలి అనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

మేడిగడ్డ బ్యారేజీకి పోటెత్తిన వరద

జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 16 :

మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బరాజ్ కు వరద నీరు భారీగా వస్తోంది. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల కారణంగా బరాజ్ కు వరద పెరుగుతోంది. మంగళవారం 94,640 క్యూసెక్కుల ప్రవాహం రాగా బుధవారం 1.08,500 క్యూసెక్కులకు పెరిగింది. మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బరాజ్ గరిష్ట నీటి ప్రవాహం ఎత్తు రివర్ బెడ్ నుండి సముద్ర మట్టానికి 100 మీటర్లు కాగా, ప్రస్తుతం 90.50 మీటర్ల ఎత్తులో ఉందని భారీ నీటి పారుదల శాఖ ఈఈ సురేశ్ తెలిపారు.

గజం భూమి ఎక్కువ ఉన్నా సరెండర్ చేస్తా

హైదరాబాద్, సెప్టెంబర్ 16 :

తాను ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న భూముల కన్నా గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే సరెండర్ చేస్తానని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తేల్చి చెప్పారు. అసెంబ్లీలో 22ఏపై బుధవారం జరిగిన చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన కుటుంబానికి ఎక్కడో భూములు ఉన్నట్టు ప్రస్తావించిన అంశంపై 'ఎక్స్' వేదికగా ఆమె స్పందించారు. అసెంబ్లీలో సీఎం ఎవరెవరి పేర్లు ప్రస్తావించి వారికి ఎక్కువ భూములు ఉన్నట్లు చెప్పారో వారందరిపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. అయితే□ వారందరిపై సరైన విచారణ జరిపిస్తారన్న నమ్మకం తనకు లేదన్నారు. సీఎం చదివిన భూముల చిట్టాలో నిజాలు నిగ్గు తేలాలంటే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 'సీఎం ఈ రోజు అసెంబ్లీలో ప్రస్తావించిన గుంట నక్క, కేసీఆర్ ఫాం హౌస్‌లో ఉండే సీఎం గూఢచారి సహా నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి సహా అందరి భూములపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలి అని డిమాండ్ చేశారు. తాను ఎప్పటినుంచో చెప్తున్నట్టుగా గుంపు మేస్త్రీ - గుంటనక్క కలిసే ఉన్నారని మరోసారి స్పష్టం చేశారు. వారిద్దరూ కలిసే ఈ డ్రామాలు చేస్తున్నారని కవిత మండిపడ్డారు. నిబంధనలు అతిక్రమించి తనకు గజం భూమి ఎక్కువగా ఉన్నా, ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న భూమి కన్నా గజం అదనంగా ఉన్నట్టు తేలినా ఆ భూములు ప్రభుత్వానికి సరెండర్ చేస్తానని మరోసారి స్పష్టం చేస్తున్నానన్నారు.

నాణ్యమైన విద్యకు ప్రజా ఉద్యమమే పునాది

- **ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఐసీయూలో ఉంది**
- **ప్రజలే వైద్యులై చికిత్స చేసి బతికించుకోవాలి**
- **తెలంగాణ విద్యా కమిషన్ మాజీ చైర్మన్ మురళి**

ఖమ్మం, సెప్టెంబర్ 16 :

ప్రజలకు నాణ్యమైన విద్య లభించాలంటే రాజకీయ వ్యవస్థపై ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ విద్యా కమిషన్ మాజీ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. ప్రజల నుంచి డిమాండ్ లేకుండా ఏ పాలకవర్గం విద్యావ్యవస్థను సరిదిద్దుతుందని భావించలేమని, ఆశించడం కూడా పొరపాటేనని అన్నారు. ఖమ్మం మయూరి సెంటర్లోని ఓ హోటల్‌లో విద్యాభిమానులు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలతో బుధవారంజరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఐసీయూలో ఉందని, ప్రజలే డాక్టర్లుగా మారి దానికి చికిత్స చేసి బతికించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం 40 లక్షల మంది పిల్లల తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణకు చట్టం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలు గల తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా మార్చితే ప్రైవేటు బడులకు పిల్లలను పంపాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం 37శాతం మంది పిల్లలే చదువుతున్నారన్నారు.



ఇలాగే అసౌకర్యంగా కొనసాగితే ప్రభుత్వ బడి మరింత దిగజారే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో బస్సు యాత్ర లో పాల్గొన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ కోర్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ పద్మజా షా, ఎం.చంపాలాల్, పి.అశోక్ కుమార్, సృజన యాదవ్, పోరన్న, ఎం.నర్సింహారావు, హరీష్, రుబీనా, నిఖిల్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి సీనియర్ జర్నలిస్టు, ఎడ్యుకేషన్ ఎనలిస్టు ఎన్.తిర్మల్ మోడరేటర్ గా వ్యవహరించారు. సమావేశంలో డాక్టర్ యం.యఫ్ గోపినాథ్, భద్రూనాయక్, పిఆర్టీ యు జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్, టిపిటీ యఫ్ జిల్లా అధ్యక్షుడు జి.మల్లయ్య, యుటీయఫ్ ప్రతినిధి ఉద్దండు, ధర్మసమాజ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సుంక రశ్మీనివాస్, పిడియస్యు జిల్లా కార్యదర్శి మ స్తాన్, బలహీనవర్గాల జాక్ కన్వినర్ పి. రాంబాబు, కనకయ్య, రిటైర్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి టి.వేణు, నాగిరెడ్డి, ప్రజానాట్యమండలి దేవేందర్, బొబ్బిలి భారత్ చంద్ర, మణిభూషణాచారి, ఖలీల్, ఝాన్సీ, సునీత, సృజన, విజయకుమార్ గుంతేటి వీర భద్రం తదితర 30 మంది విద్యారంగం ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రౌండుటేబుల్ సమావేశం ప్రభుత్వ బడులను సౌకర్యవంతంగా తీర్చిదిద్దడానికి మండలానికి నాలుగు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, ప్రైవేటు పాఠశాల ఫీజులు నియంత్రణ చేయాలని, చట్టబద్ధంగా విద్యకు బడ్జెట్‌లో ఏటా 18శాతం నిధులు కేటా యించాలని తీర్మానం చేసింది. ఈ మూడు అంశాలపై జరిగే ఉద్యమానికి సైతం సమావేశం సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

హైదరాబాద్‌ను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం

మొదటిపేజీ తరువాయి

ప్రతినిధులకు వివరించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సింగపూర్ వాణిజ్యపరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇంధన వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ బృందం బుధవారం భేటీ అయింది. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి అంశాలను సింగపూర్ ప్రతినిధులకు సీఎం వివరించారు. హైదరాబాద్‌ను పర్యాటకంగానే కాక నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్న సీఎం ఇప్పటికే హార్వార్డ్, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీల, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తమ ఆఫ్ షోర్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించినట్లు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతోపాటు, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థికపరమైన సహకారం అందించాలని సీఎం ఆ ప్రతినిధులను కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అన్ని రకాలుగా ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. పెట్టుబడులపై సింగపూర్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులను ఫ్యూచర్ సిటీలో డిసెంబరులో నిర్వహించే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, కాన్సుల్‌జనరల్ విలియం చిక్, ఇతర సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పాత దరఖాస్తుల బదిలీకి అవకాశం

హైదరాబాద్, సెప్టెంబర్ 16 :

హౌసింగ్ బోర్డు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టపర్స్ సొంతింటి పథకానికి సంబంధించి 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మరో వెసులుబాటు కల్పించినట్లు బోర్డు వైస్ చైర్మన్, కమిషనర్ వి.పి.గౌతమ్ తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం కింద దరఖాస్తు చేసుకుని ప్రస్తుతం ఎల్‌బీ నగర్, గోషామహల్, ముషీరాబాద్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో నివసిస్తుంటే తమ పాత దరఖాస్తును ఈ నియోజకవర్గాలకు బదిలీ చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ పాత దరఖాస్తు వివరాలతో హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోని https://tghb.telangana.gov.in/curestatus లింక్ ద్వారా ఈనెల 20లోగా దరఖాస్తు బదిలీ కోసం అభ్యర్థించాలని గౌతమ్ సూచించారు. అభ్యర్థి ప్రస్తుతం నివసిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గానికి మాత్రమే దరఖాస్తు బదిలీ జరుగుతుందని, ఈ బదిలీ నివాస ధ్రువీకరణతో పాటు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించిన అన్ని అర్హతలు, నిబంధనల పరిశీలనకు లోబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం అభ్యర్థులు కొత్తగా లేదా ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించరాదన్నారు. దరఖాస్తు బదిలీ చేయడం వల్ల ఇంటి కేటాయింపుపై ఎలాంటి హక్కు ఏర్పడదని, దరఖాస్తుల పరిశీలన, అర్హత నిర్ధారణ, నిర్దేశించిన కేటాయింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే అర్హులైన వారికి ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి నగదు చెల్లించవద్దని గౌతమ్ కోరారు. అధికారిక సమాచారం తెలంగాణ హౌసింగ్ బోర్డు అధీకృత మార్గాల ద్వారా మాత్రమే తెలియజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు https://tghb.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా తెలంగాణ హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ నంబర్ 04024603572ను సంప్రదించవచ్చునన్నారు.

వినాయక నిమజ్జనంలో విషాదం

- **ఆరుగురు విద్యార్థుల మృతి**
- **చెరువులో మట్టి కోసం తీసిన గుంతలతోనే ప్రమాదం**
- **ఈత రాకపోవడంతో విగ్రహం సహా మునిగిపోయిన విద్యార్థులు**
- **ఘటనపై ఆరా తీసిన ఎమ్మెల్యే జీఎంఆర్**
- **ప్రాచీన్ హాస్పిటల్‌కు చేరుకున్న సైబరాబాద్ డీసీపీ శ్రీనివాస్**
- **మంత్రి సీతక్క దిగ్భ్రాంతి**

పటాన్ చెరు, సెప్టెంబర్ 16 :

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్ద కంజర్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. బుధవారం వినాయక నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు విద్యార్థులు మృతిచెందారు. నిమజ్జనం కోసం నేరేడు చెరువులో దిగి విద్యార్థులు మృతిచెందారు. మృతులను పెద్దకంచర్ల చెందిన శిరీష చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులుగా గుర్తించారు. మృతులు నర్సింహ రాజు, సుమంత్ (డిప్లొమా సెకండ్ ఇయర్), గణేష్ (డిప్లొమా సెకండ్ ఇయర్), ఉదయ్ కిరణ్ (డిప్లొమా థర్డ్ ఇయర్), శ్యామ్ కుమార్ (డిప్లొమా ఫస్ట్ ఇయర్), సిద్దార్థ్ (టెన్త్ క్లాస్) చదువుతున్నారు. విద్యార్థుల మృతి పట్ల పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాచీన గ్లోబల్ హాస్పిటల్‌కు వెళ్లి విద్యార్థుల మృతదేహాలకు నివాళులర్పించారు. గురువారం ఉదయం 10 గంటల లోపు పోస్టుమార్టం పూర్తి చేయాలని, తదనంతరం వారి వారి సొంత స్థలాలకు అంబులెన్స్‌లో తరలించాలని అధికారులను ఆదేశించారు. సొంత నిధులతో అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబరాబాద్ డీసీపీ శ్రీనివాస్ ప్రాచీన్ హాస్పిటల్‌కు చేరుకొని ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఒకేసారి ఆరుగురు విద్యార్థులు చెందడం పట్ల ఆయన తీవ్రంగా కలతచెందారు. శిరీష ట్రస్ట్ శివనగర్ చౌరస్తా పెద్దకంజర్లలో ఉండగా 70 మంది విద్యార్థులు ఒకటవ తరగతి నుండి పాలిటెక్నిక్, బీటెక్ వరకు చదివే పిల్లలు ఉన్నారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులను మాత్రమే ట్రస్టులో చేర్చుకుంటారు. ఆంధ్రకు చెందిన కృష్ణంరాజు అనే వ్యక్తి తన కుమార్తె శిరీష పేరు మీద ట్రస్ట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. వినాయక నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు విద్యార్థులు మృతిచెందడంతో పటాన్ చెరు ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది.



విద్యార్థుల మృతిపై రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువులో మునిగి ఆరుగురు విద్యార్థులు మృతిచెందడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మంత్రి సీతక్క దిగ్భ్రాంతి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువులోకి దిగి ఆరుగురు చిన్నారులు మృతిచెందిన ఘటనపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పండుగ వేళ ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకునేందుకు మంత్రి సీతక్క సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, చేపట్టిన సహాయక చర్యలు, బాధిత కుటుంబాలకు అందుతున్న సహాయం తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. అలాగే మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శృతి ఓఝాతో మంత్రి సీతక్క మాట్లాడారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం, పిల్లల భద్రతకు సంబంధించిన చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చిన్నారుల భద్రత విషయంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా నిమజ్జన కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో పిల్లలు ప్రమాదకరమైన నీటి వనరుల వద్దకు వెళ్లకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు.

పటేల్ ధైర్యాన్ని స్మరించుకోవాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 16 :

భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి పేర్లు వింటే యువతరం నరనరాల్లో దేశభక్తి ఉప్పొంగుతుంది.. అదే స్థాయిలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ త్యాగాన్ని, ధైర్యాన్ని కూడా భావితరాలు స్మరించుకోవాలి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. నాడు పటేల్ తెగువ చూపకపోయి ఉంటే నేడు తెలంగాణ భారత యూనియన్‌లో ఉండేది కాదని స్పష్టం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో బుధవారం ఏర్పాటు చేసిన చారిత్రక ఫొటో ఎగ్జిబిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులతో కలిసి ప్రదర్శనను తిలకించిన ఆయన నిజాం నిరంకుశ పాలనపై సాగిన వీరోచిత పోరాట ఘట్టాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ దేశమంతటికీ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే హైదరాబాద్ సంస్థానానికి మాత్రం దాదాపు పదమూడు నెలల తర్వాత 1948 సెప్టెంబరు 17న స్వేచ్ఛ లభించిందని గుర్తు చేశారు.

గణనాథుని సన్నిధిలో భక్తి స్వరాలు



- -సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భజనలు

సంగారెడ్డి సెప్టెంబర్ 16 (సిరి న్యూస్)

:సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక భజన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రెండో రోజు ఉత్సవాల్లో భాగంగా వినాయకుని సన్నిధిలో నిర్వహించిన భజన కార్యక్రమంతో పట్టణంలోని మంజీరా నగర్ మెయిన్ రోడు భక్తిమయంగా మారింది. సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథునికి నైవేద్యం సమర్పించిన కమిటీ సభ్యులు అనంతరం భవాని భజన మండలి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో స్వామివారిని కొలిచారు. గణపతి నామస్మరణతో మార్మోగగా, భక్తులు ఆధ్యాత్మిక భావనలో మునిగిపోయారు. చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా భజన కార్యక్రమంలో పాల్గొని గణనాథుని కృపకు పాత్రులయ్యారు. భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ భజన కళాకారులు శాంతి కుమార్, శ్రీశైలం, నర్సింలు, మహేష్, కమిటీ సభ్యులు మాణిక్ ప్రభు, దత్తాత్రి, సాయినాథ్,శ్రీశైలం, పెంటయ్య,సురేష్, ఆంజనేయులు, రాము, శేఖర్, రమేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఇరిగిన కుర్చీలు.. ఎవరి కోసం?

- రోడ్డు పక్కన నెల రోజులుగా దర్శనం.. ప్రజల్లో ఆసక్తికర చర్చ

మునిపల్లి, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):



మునిపల్లి మండలం కంకోల్ టోల్‌గేట్ సమీపంలోని జాతీయ రహదారి 65 పక్కన రెండు ఇరిగిన ప్లాస్టిక్ కుర్చీలు నెల రోజులుగా కనిపిస్తున్నాయి. బురద మధ్య కుర్చీలు ఉంచడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు వాటిని ఆసక్తిగా గమనిస్తున్నారు. వాహనదారులు ఇక్కడ వాహనాలు ఆపకూడదనే సంకేతమా.. లేక ఏదైనా అధికారి కూర్చోవడానికా? అంటూ ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. ఎండ వస్తే దుమ్ము, వర్షం పడితే బురదగా మారి భారీ వాహనాలు దిగబడే ఈ ప్రాంతంలో కుర్చీలు ఎందుకు ఏర్పాటు చేశారనేది ప్రశ్నగా మారింది. కుర్చీలు ఉన్నాయి.. కూర్చునేవారు ఎవరు? అన్నట్లు గా కనిపిస్తున్న ఈ దృశ్యంపై సంబంధిత అధికారులు స్పందించి కుర్చీల ఏర్పాటు వెనుక ఉద్దేశాన్ని స్పష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రండి, ప్రతిభను చాటి స్ఫూర్తినివ్వండి'



- గీతం హైదరాబాదులో ఆకట్టుకున్న బోధనేతర సిబ్బంది సాంస్కృతిక ఉత్సవం

పటాన్ చెరు, సెప్టెంబర్ 16, (సిరి న్యూస్):

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని విద్యాపరమైన ఆవిష్కరణ,పురోగతి కేంద్రం (సీఏఐఏ), బోధనేతర సిబ్బంది (ఎన్.టి.ఎస్)లలో ప్రతిభ, సృజనాత్మకత, సామూహిక స్ఫూర్తిని చాటిచెప్పే ఒక ఉత్సాహభరితమైన వేదిక అయిన ఎన్.టి.ఎస్. సాంస్కృతిక ఉత్సవం 2026ను బుధవారం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు ప్రారంభించారు. విశ్వవిద్యాలయం యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రమాణాలు, ఆకాంక్షలకు అనుగుణంగా, సిబ్బంది తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని, వృత్తిపరమైన అభివృద్ధిని స్వీకరించాలని, ఇంకా అధిక సామర్థ్యం కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు. గీతం మూడు ప్రాంగణాల లో బోధనేతర సిబ్బంది అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా, ఉద్యోగులు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి, సహోద్యోగులతో మమేకమవ్వడానికి, మరింత భాగస్వామ్యం, సహకారం, స్నేహ భావాన్ని పెంపొందించుకోవడానికి సీఏఐఏ ఒక వేదికను సృష్టించింది. ఈ కార్యక్రమంలో పలువురు బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచిన వారికి జ్ఞాపికలు, గుర్తుండిపోయే బహుమతులు అందజేశారు. 'రండి,ప్రదర్శించండి,వేడుక జరుపుకోండి, స్ఫూర్తినివ్వండి' అనే ఈ ప్రత్యేకమైన, ఆనందదాయకమైన వేదికను సృష్టించినందుకు సీఏఐఏకు సిబ్బంది కృతజ్ఞతలు తెలియ జేశారు.



తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే..

- గిరిజనుల రిజర్వేషన్లు పది శాతానికి పెంచింది కేసీఆరే.
- సెప్టెంబర్ 17న ప్రతి తండాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయాలి.
- మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి..

మెదక్ సెప్టెంబర్,16(సిరి న్యూస్)



గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణలో కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గుర్తు చేస్తూ సెప్టెంబర్ 17న మెదక్ జిల్లాలో ప్రతి తండాలో కేసీఆర్‌కు క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు.బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గిరిజనుల జనాభాకు అనుగుణంగా ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గిరిజనుల స్వయం పాలన కోసం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. గిరిజనుల విద్యా, సామాజిక అభివృద్ధి కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారని గుర్తుచేశారు.గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. 10 శాతం రిజర్వేషన్ కారణంగా గిరిజన విద్యార్థులకు విద్యా రంగంలో ప్రయోజనం కలుగుతోందని, వైద్య విద్యలో ఏటా విద్యార్థులకు సీట్లు లభిస్తున్నాయని తెలిపారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం కేసీఆర్ చేసిన కృషిని గుర్తుచేసుకునేందుకే సెప్టెంబర్ 17న ప్రతి తండాలో క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 500 జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకే సర్పంచులుగా అవకాశం కల్పించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తండాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించారని తెలిపారు.
తండాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. రోడ్లు లేని పలు తండాలకు రహదారులు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు.మెదక్ పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించామని గుర్తు చేశారు. నిధులు కూడా మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని ఆరోపించారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నది కూడా కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదని, కాంగ్రెస్ నాయకుల పాలనగా మారిందని ఆరోపించారు. ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గిరిజనుల హక్కులు, సంక్షేమాన్ని విస్మరిస్తోందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించడం లేదని ఆరోపించారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.అనంతరరం సుల్తాన్‌పూర్ తండా సర్పంచ్ రమేష్, గిరిజన నాయకులు శ్రీను నాయక్, రంజిత్ నాయక్, ధన్ సింగ్ లు మాట్లాడుతూ.. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయం పాలన కల్పించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందనిఅన్నారు. గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచి వారి హక్కులకు గుర్తింపు కల్పించారని తెలిపారు.మెదక్ పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు రద్దు చేసిందని ఆరోపించారు.గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు.తండాలకు గతంలో కల్పించిన మౌలిక వసతులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న మెదక్ జిల్లాలోని అన్ని తండాల్లో బిఆర్ఎస్ జెండాలు ఎగురవేసి, కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్,జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మెదక్ హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం అంజ గౌడ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా. నరేందర్, నాయకులు గడ్డమీద కృష్ణ గౌడ్,ప్రభు రెడ్డి,ఆర్కే శ్రీనివాస్,సాప సాయిలు, మార్గం. ఆంజనేయులు, శ్రీహరి, ప్రభాకర్, మంగ్యా,ఫుల్ సింగ్, ధన్ సింగ్,పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తును అంచనా వేస్తూ సుస్థిరత సాధించండి

- ఆతిథ్య ఉపన్యాసంలో గీతం విద్యార్థులకు డాక్టర్ బొబ్బా సూచన

పటాన్ చెరు, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):



బ్యాటరీ అధునాతన సాంకేతికతలపై పట్టు సాధించాలని, ఇంటెలిజెంట్ బ్యాటరీ పరిజ్ఞానంతో భవిష్యత్తు అవసరాలను అంచనా వేసి సుస్థిరమైన రేపటిని నిర్మించాలని స్మార్ట్ ఎకో ఎలక్ట్రిక్ డ్రైవ్స్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డాక్టర్ ఫణీంద్రబాబు బొబ్బా సూచించారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'బ్యాటరీ ఆరోగ్య పర్యవేక్షణ, పునర్వినియోగంలో ఏఐ, ఎంఎల్ వినియోగం'పై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.
బ్యాటరీ ఆరోగ్య పర్యవేక్షణ, ఆరోగ్య స్థితి, మిగిలిన ఉపయోగకర జీవితం, ముందస్తు నిర్వహణ, పునర్వినియోగం వంటి అంశాలను ఆయన వివరించారు. వోల్టేజ్, కరెంట్, ఉష్ణోగ్రత, ఛార్జ్‌డిశ్చార్జ్ డేటాను ఏఐ, ఎంఎల్ ద్వారా విశ్లేషించడం వల్ల బ్యాటరీ పనితీరు, భద్రత, జీవితకాలాన్ని మెరుగుపరచవచ్చన్నారు. బ్యాటరీల గుర్తింపు, వర్గీకరణ, పదార్థాల పునరుద్ధరణ, పునర్వినియోగంపై కూడా వివరించారు. కేస్ స్టడీలతో విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల సమక్షంలో స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి డాక్టర్ బొబ్బాను సత్కరించారు. కార్యక్రమాన్ని డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ పి.వి. రామకృష్ణ సమన్వయం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు..

- తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్‌కు ప్రథమ ప్రాధాన్యత
- పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలు

పటాన్ చెరు, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):



తాగునీరు, విద్యుత్, పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. రూ.345 కోట్లతో నిర్మిస్తున్న క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల పనుల్లో వేగం పెంచాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, విద్యుత్ సమస్యల పరిష్కారానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
అక్టోబర్ మొదటి వారంలో పోచారం, లకడారం సబ్‌స్టేషన్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల, జిన్నారం పరిధిలో రూ.75 కోట్లతో చేపట్టిన పనుల్లో 50 శాతం పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నందిగామ షాపింగ్ కాంప్లెక్స్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

బాంబే కాలనీలో మోడల్ రైతు బజార్ షాపుల ప్రారంభం



- త్వరలోనే అన్ని షాపుల్లో విక్రయాలు ప్రారంభించాలి: ఆదర్శ్ రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):

భారతీనగర్ డివిజన్ బాంబే కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మోడల్ రైతు బజార్ షాపులను బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వి. సింధు ఆదర్శ్ రెడ్డి, అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ప్రారంభించారు. అన్ని షాపుల్లో త్వరలోనే కూరగాయలు, పండ్లు, నాన్‌వెజ్ తదితర విక్రయాలను ప్రారంభించాలని ఆదర్శ్ రెడ్డి షాపుల కేటాయింపుదారులకు సూచించారు. మిగిలిన మౌలిక వసతుల పనులను పూర్తి చేసి, టెండర్ ప్రక్రియను త్వరగా ముగించాలని సింధు ఆదర్శ్ రెడ్డి అధికారులను కోరారు. రైతు బజార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే స్థానికులకు తాజా సరుకులు అందుబాటు ధరల్లో లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు, షాపుల కేటాయింపుదారులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి ప్రతిభ గణపయ్య

జిన్నారం సెప్టెంబర్ 16 సిరి న్యూస్

మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో ప్రతిభ ఎకో ఫ్రెండ్లీ గణేశా నిమజ్జనం ఉత్సవం బుధవారం విద్యార్థుల ప్రత్యేక పూజ కార్యక్రమాలతో ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ నేతృత్వంలో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణహితాన్ని కాంక్షిస్తూ పాఠశాలలో ప్రతిభ ఎకో ఫ్రెండ్లీ గణేశా ను ఏర్పాటుచేసి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పండుగలు సంస్కృతికి ఐక్యతకు నిదర్శనాలు అన్నారు ఈ సందర్భంగా బై బై ఎకో ఫ్రెండ్లీ గణేశా, గణపతి బప్పా మోరియా గణేష్ మహారాజ్ కి జై అంటూ విద్యార్థులు ఆడుతూ పాడుతూ గణపతి నిమజ్జనం ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి స్థానిక అక్కమ్మ చెరువులో బాయ్ బాయ్ ప్రతిభ ఎకో ఫ్రెండ్లీ గణేశ అంటూ విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ ఉపాధ్యాయ విద్యార్థి బృందం పాల్గొన్నారు.



వీరభద్ర కాలనీలో ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు

- 73 మంది మహిళలకు వైద్య పరీక్షలు
- మూడు రోజుల్లో నివేదికలు

గుమ్మడిదల, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరభద్ర కాలనీలో మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షల శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. యూనీ బెస్ట్ ఫౌండేషన్, ఏఐజీ ఆసుపత్రి, తెలంగాణ ప్రభుత్వం, గ్రామ్యూల్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా, వైద్యాధికారి డాక్టర్ ఎస్. మధుకర్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ పరీక్షలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో మొత్తం 73 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన వైద్య పరీక్షలను పూర్తిస్థాయిలో నిర్వహించారు. డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి నేతృత్వంలోని వైద్య బృందం మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై పలు సూచనలు చేసింది. పరీక్షలకు సంబంధించిన నివేదికలను మూడు రోజుల్లో అందజేయనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు విజయలక్ష్మి, జైపాల్ రెడ్డి, సురభి కుమార్ గౌడ్, చక్రపాణి, ఆకుల మాధవి, వెంకట్రామిరెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్, పర్యవేక్షకురాలు మంజుల, సహాయక నర్సు వసుంధర, ఆశా కార్యకర్త సునీత తదితరులు పాల్గొన్నారు.

యనగండ్ల గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

- పారిశుద్ధ్య కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో: రఫిక్ ఉన్నిసా
- గ్రామ సర్పంచ్ కోరబోయిన లక్ష్మి పెంటయ్య ఆధ్వర్యంలో

కొల్చారం, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్)



కొల్చారం మండలంలోని యనగండ్ల గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ కోరబోయిన లక్ష్మిపెంటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమానికి ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా హాజరయ్యారు. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రధాన వీధులు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి శుభ్రపరిచే చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, వార్డు సభ్యులు ,గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార లోపాన్ని అధిగమిద్దాం





- గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలి.
- సీడీపీవో వెంకటరమణమ్మ.
- ర్యాలమడుగులో ఘనంగా పోషణ మాస కార్యక్రమం.

మెదక్ సెప్టెంబర్,16(సిరి న్యూస్)

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలని సీడీపీవో వెంకటరమణమ్మ సూచించారు. పోషణ మాసం సందర్భంగా మాచవరం సెక్టార్ పరిధిలోని ర్యాలమడుగు గ్రామంలో బుధవారం పోషణ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీడీపీవో వెంకటరమణమ్మ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపం తలెత్తకుండా నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సమతుల్య ఆహారం ఎంతో అవసరమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు
సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ అందించే భోజనాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.పోషణ మాస కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, వారి ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్రపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ రమా, గ్రామ సర్పంచ్ రవి, ఉపసర్పంచ్ శిరీష, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్‌లో ప్రకృతి ఆధారిత పరిష్కారాలపై సీఎంసీ దృష్టి



శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):

ఇటీవలి వర్షాల్లో సీఎంసీ పరిధిలోని 56 ప్రాంతాల్లో గంట,రెండు గంటల పాటు నీటిముంపు ఏర్పడింది.ట్రాఫిక్ స్తంభించి ప్రజల రాకపోకలు ఆగిపోయాయి. ఈ సమస్యకు ప్రకృతి ఆధారిత పరిష్కారాలు అవసరమని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది.637.19 చ.కి.మీ. విస్తీర్ణంలో ఉన్న సీఎంసీలో పట్టణీకరణ వేగంగా పెరగడంతో పేవ్డ్ ప్రాంతాలు పెరిగాయి. వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా రోడ్లపై నిలవడం వల్ల ఫిర్యాదులు పెరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో కమిషనర్ సమక్షంలో డా. భీమ్రాజా,శ్రీ శక్తివేల్ ప్రజెంటేషన్ ఇచ్చారు.కోయంబత్తూరులో అమలవుతున్న స్మార్ట్ స్టార్మ్ వాటర్ సొల్యూషన్స్, మాడ్యులర్ ఎకో బ్లాక్, స్పాంజ్ విధానాలను వివరించారు. వర్షపు నీటిని సేకరించి భూగర్భ జలాలను రీచార్జ్ చేయడం ద్వారా నీటిముంపు తగ్గుతుందని తెలిపారు.ప్రజెంటేషన్ అనంతరం నీటిముంపు ప్రాంతాల్లో ఈ పరిష్కారాలను దశలవారీగా అమలు చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

సిఎంసి పరిధిలో అనధికార నిర్మాణాలు కూల్చివేత

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):



అనుమతులు లేకుండా వెలుస్తున్న నిర్మాణాలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఉక్కుపాదం మోపింది. మూడు జోన్లో ఒక్కరోజే 18 అక్రమ నిర్మాణాలను గుర్తించి, వాటిలో 17ను కూల్చివేశారు.మరో ఆరు కేసుల్లో నోటీసులు జారీ చేశారు.నిబంధనలు ఉల్లంఘించి భవనాలు కట్టేస్తున్న వారిపై క్షేత్రస్థాయిలో తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు సీఎంసీ వెల్లడించింది.శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లో బృందాలు తిరిగి, అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్నాయి.జోన్‌ల వారీగా కూల్చివేతలు కుత్బుల్లాపూర్ 7, సెరిలింగంపల్లి 6, కూకట్‌పల్లి 4.గుర్తించిన ప్రతి కేసును నిబంధనల ప్రకారమే పరిశీలిస్తున్నామని, అవసరమైతే తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. అనధికార నిర్మాణాలపై నిరంతరం కనిపెట్టాలని సీఎంసీ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లోనూ మూడు జోన్లో తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

ప్రజా పాలన దినోత్సవానికి సర్వం సిద్ధం

- జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి రాక.
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.

మెదక్ సెప్టెంబర్,16(సిరి న్యూస్)



ప్రజాపాలన దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలోని గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఈ నెల 17న ఉదయం 10 గంటలకు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అధ్యక్షతన ప్రజా పాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ వేడుకలకు అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

పురోహితుడి మృతి కి కారణం అయిన వారిని శిక్షించాలి

**పెద్ద శంకరం పేట
, సెప్టెంబర్ 16, (సిరి న్యూస్)**



నల్గొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) మండలం చింతల పాలెం గ్రామం లొ పురోహితుడు దత్తుప్రసాద్ శర్మమృతికి కారణం అయిన వారిని శిక్షించాలని రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్ర శేఖర్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.చింతల పాలెం పురోహితులు దత్త ప్రసాద్ శర్మ వినాయక చవితి సందర్భంగా పూజలు చేయడానికి ఒక మండపం వద్దకు వెళ్లగా వారు సిద్ధంగా లేకపోవడం తో, మరో మండపం వద్దకు వెళ్లాడని దీంతో మొదటగా మా మండపం వద్ద పూజలు నిర్వహించాలని మొదటి మండపం నిర్వాహకులు అక్కడికి వెళ్ళి గొడవ పెట్టుకున్నట్లు తెలిపారు. దీంతో దత్తు ప్రసాద్ శర్మ కు హార్ట్ ఎటాక్ రావడం తో మృతి చెందాడని అతని మృతి కి కారణం అయన వారిని శిక్షించాలని గుడి.చంద్ర శేఖర్ పంతులు ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు.

ప్రధాని మోదీ పుట్టినరోజున ప్రతి ఇంట దీపం వెలిగించాలి



- సంగారెడ్డి బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోణం వితల్

**పెద్ద శంకరంపేట,
సెప్టెంబర్ 16, (సిరి న్యూస్):**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రతి ఇంటిలో దీపం వెలిగించాలని సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు కోణం వితల్ పిలుపు నిచ్చారు. బుధవారం
పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో నెలరోజుల పాటు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలు తమ ఇళ్లలో దీపాలు వెలిగించి ప్రధానికి ఆశీస్సుల మద్దతు, తెలియ జేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్య మంత్రిగా ప్రధాన మంత్రిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నరేంద్ర మోడీ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ, నారాయణఖేడ్ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, బి జె వై ఎం అధ్యక్షులు బుగుడాల కృష్ణ, టెంకటి వార్డు సభ్యులు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్ధి బుద్ధి సమేత గణేష్ కళ్యాణ మహోత్సవ ఆహ్వానం



సదాశివపేట. సెప్టెంబర్ 16. (సిరిన్యూస్)

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారము సాయంత్రం శ్రీ బోలే నాథ్ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి బుద్ధి సమేత విగ్నేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. గణపతి ఉత్సవాలలో చాలా విశేషమైనటువంటి కార్యక్రమం ఈ కళ్యాణ మహోత్సవం మన కుటుంబంలో సిద్ధి బుద్ధి అందరికీ కలగాలని మంచి సంకల్పంతో ఈ కళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు సంకల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమస్త భక్తులందరూ కూడా విచ్చేసి ఈ కళ్యాణోత్సవాన్ని వీక్షించి గణపయ్య కృపకు పాత్రులు కాగలరు.

ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రసూల్ పటేల్



మునిపల్లి, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):

మునిపల్లి మండలం ముగ్ధంపల్లి గ్రామానికి చెందిన యేసయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి
నిర్మాణ పనులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రసూల్ పటేల్ బుధవారం శంకుస్థాపన చేశారు. నిర్మాణ స్థలంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని
సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు, ఫిరోజ్ ఖాన్, వీరేశం, ఈశ్వరయ్య, వీరన్న, చాంద్ పాషా పటేల్, మల్లప్ప, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రోస్టర్ పాయింట్ల రద్దుకు ‘ మాల విద్యార్థి గర్జన’



- అక్టోబర్ 10న భారీ కార్యక్రమం..
- పోస్టర్ ఆవిష్కరణ

కొల్చారం, సెప్టెంబర్ 15(సిరి న్యూస్)

రోస్టర్ పాయింట్ల వల్ల మాల విద్యార్థులు, ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని, వాటిని పూర్తిగా రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని రోస్టర్ పాయింట్ల వ్యతిరేక పోరాట సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 10న నిర్వహించనున్న ‘మాల విద్యార్థి గర్జన’ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం మెదక్ పట్టణంలో జెన్‌జీ విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. రోస్టర్ పాయింట్ల విధానం వల్ల మాల విద్యార్థులు, ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ప్రశాంత్, మాజీ సర్పంచ్ ఎల్లేశం, శాంతికుమార్, ప్రవీణ్, అశోక్, చింటూ, భూమేష్, సందీప్, శ్రావణ్, నాగేష్, దివాకర్, రూబెన్, దానియేలు తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి



- గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటి.

సదాశివపేట. సెప్టెంబర్ 16. (సిరిన్యూస్) సదాశివపేటలో 46 వ శ్రీ గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ తరపున రాబోవు గణేష్ నిమజ్జన కార్యక్రమం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 25 వ తేదీన నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణంకి సంబంధించిన మున్సిపల్ కమిషనర్ శివాజీ,పట్టణ సీఐ వెంకటేశం,పట్టణ ఎమ్మార్వో హరిచంద్ర ప్రసాద్, పట్టణ ఎల క్ట్రికల్ ఏ ఈ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అంజమ్మసత్యనారాయణ,వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిల్ సభ్యులు వివిధ పార్టీల నాయకులు వివిధ సంఘాల నాయకులు వివిధ మండపాల నిర్వాహకులు హాజరైనారు. ఈ సందర్భంగా అధికారులు వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ క్రమశిక్షణతో నిమజ్జన కార్యక్రమం పాల్గొనాలని నిర్వాహకులకు సూచించారు.అలాగేసదాశివపేటలోనిగణనాథులకుసీరియల్ నంబర్లు కేటాయించడం జరిగింది. దాదాపుగా 85 వినాయకు లకు నిమజ్జన కార్యక్రమంలో క్రమ సంఖ్యకేటాయించడం జరిగింది.

ఆహ్వాన బై ఎస్ ఫోర్ హోటల్ ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి.



సదాశివపేట. సెప్టెంబర్ 16. (సిరిన్యూస్)

సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామ శివారులో రిలయన్స్ పెట్రోల్ పంపు పక్కన ఆహ్వాన బై ఎస్ ఫోర్ హోటల్ ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యతగల రుచికరమైన ఆహారాన్ని ఇచ్చినట్లయితే వ్యాపారంలో అంచలంచలుగా ఎదగడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, సదాశివపేట మండల అధ్యక్షుడు ఓగ్గు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నందికంది సర్పంచ్ ప్రవంతి విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ, నాయకులు చింటూ గౌడ్, నాగరాజు గౌడ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గణపయ్య ప్రజలను చల్లంగా చూడయ్యా

- 19వ వార్డు కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజు గౌడ్.

సదాశివపేట. సెప్టెంబర్ 16.(సిరిన్యూస్)

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సదాశివపేట పట్టణంలోని 19వ వార్డులో శ్రీరామ్ సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 19వ వార్డు కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజు గౌడ్ కుటుంబ సమేతంగా పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పురోహితుడు లింగం స్వామి నేతృత్వంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో



జీవించాలని ఆకాంక్షించారు. గణపయ్య ప్రజలను చల్లంగా చూడయ్యా అని వేడుకోవడం జరిగిందన్నారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగి, విజయాలు చేకూరాలని ప్రార్థించినట్లు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. యువత, భక్తులు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని, నిమజ్జన కార్యక్రమాలను కూడా ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీరామ్ సేన యూత్ సభ్యులు పట్లూరి ప్రసాద్ గౌడ్, పోల సాయి కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాము, శివ శంకర్, విశాల్,సాయిరాం, శ్రీకాంత్ యాదవ్, భవాని ప్రసాద్, లక్ష్మణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనంలో డీజే నిషేధం....

హత్నూర, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):

గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు డీజే సౌండ్‌పై హత్నూర పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ మేరకు బుధవారం హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే సౌండ్ ఆపరేటర్ల కు స్టేషన్‌కు పిలిపించి పలు సూచనలు చేశారు.
చట్టం ద్వారా అనుమతించబడిన శబ్ద పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు డీజేలు, లౌడ్‌స్పీకర్లను వినియోగించరాదని పోలీసులు స్పష్టం చేశారు. విద్యార్థులు, రోగులు, వృద్ధులు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శబ్దాన్ని నియంత్రించాలని సూచించారు. పాఠశాలలు, ఆసుపత్రులు, మతపరమైన ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని తెలిపారు. ఈ సూచనలు సుప్రీంకోర్టు ఆదేశాలు, శబ్ద కాలుష్య (నియంత్రణ , నియమాలు) 2000 నిబంధనలకు అనుగుణంగా జారీ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీజే ఆపరేటర్లకు నోటీసులు జారీ చేశారు.నిబంధనలు ఉల్లంఘించి గణేష్ మహోత్సవాలు లేదా నిమజ్జన సమయంలో



డీజే సౌండ్ వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గౌస్, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య పాల్గొన్నారు. గణేష్ నిమజ్జనం శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా డీజే ఆపరేటర్లు,నిర్వాహకులు,ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్‌హెచ్‌ఓ కోరారు .

ఆర్టీసీ కార్మికులకు సర్కార్ భరోసా!..



- కార్మికుల సమస్యలపై మంత్రి ఆరా!..
- సంక్షేమానికి సర్కార్ కట్టుబాటు..
- ప్రజా రవాణాలో కార్మికులే కీలకం!..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (సిరి న్యూస్)

ప్రజా రవాణా వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తూ ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతున్న ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంచిర్యాలలో ఆర్టీసీ కార్మికులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని కార్మికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, విధి నిర్వహణలో ఎదు



రవుతున్న ఇబ్బందులు, హక్కులు, భద్రత, సంక్షేమానికి సంబంధించిన అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కార్మికులు తమ సమస్యలు, అభిప్రాయాలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటిని శ్రద్ధగా విన్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎండ, వానలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తూ ప్రజలకు నిరంతర రవాణా సేవలు అందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సేవలను మంత్రి వివేక్ వెంకటస్వామి అభినందించారు. కార్మికుల గౌరవం, భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన రవాణా సేవలు అందించడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

లోది సామాజిక వర్గం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి



- సామాజిక వివక్ష లేకుండా అవకాశాలు కల్పించాలి
- విద్య, ఉపాధి అవకాశాలు పెంచాలని బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి

పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):

లోది సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, డాక్టర్ బాల లక్ష్మీరంగు బుధవారం పెద్ద శంకరంపేట మండలంలోని లోది సామాజిక వర్గం నివాస ప్రాంతాల్లో పర్యటించారు. సంఘాల ప్రతినిధులు, ప్రజలతో మాట్లాడి విద్య, ఉపాధి, ఆర్థిక పరిస్థితులు, సంక్షేమ పథకాల అమలు, రిజర్వేషన్లు, వృత్తిపరమైన అవకాశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోది సామాజిక వర్గం ప్రజలు తమ సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసి తగిన సిఫార్సులు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ లోది సామాజిక వర్గం సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అంశాలను పరిశీలిస్తామని తెలిపారు. సామాజిక వివక్షకు తావులేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలు, వినతులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు, సిఫార్సులు అందజేస్తామని చెప్పారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పెద్ద శంకరంపేట మండలంలోని ఆరేపల్లి, పెద్ద శంకరంపేట, కమలాపూర్ గ్రామాల్లో 43 కుటుంబాలకు చెందిన 179 మంది, రేగోడు మండలంలోని కొత్వాన్‌పల్లి గ్రామంలో 19 కుటుంబాలకు చెందిన 77 మంది లోది



సామాజిక వర్గం ప్రజలు ఉన్నట్లు తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. లోది సామాజిక వర్గానికి విద్య, ఉపాధి అవకాశాలు మరింత పెంచి సామాజికంగా ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, పెద్ద శంకరంపేట తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతికుమార్, సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, సంబంధిత అధికారులు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, లోది కుల సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నకిలీ ఎల్ఆర్ఎస్‌తో భవన అనుమతి

- అనుమతి రద్దు చేసిన సీఎంసీ అధికారులు
- మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు.. ఎఫ్ఐఆర్ నమోదు

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):

నకిలీ పత్రాలు సమర్పించి భవన నిర్మాణ అనుమతి పొందిన వ్యవహారం మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. గుట్టల బేగంపేట్‌లోని ఓ స్థలానికి సంబంధించి టీజీ-బీపాస్ ద్వారా అనుమతి పొందేందుకు తప్పుడు ఎల్ఆర్ఎస్ పత్రాలను సమర్పించినట్లు అధికారులు గుర్తించారు. ఫిర్యాదు అందిన అనంతరం పత్రాలను పరిశీలించిన సీఎంసీ అధికారులు భవన నిర్మాణ అనుమతిని రద్దు చేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అసలు యజమాని సోదరుడేనంటూ ఫిర్యాదు..

గుట్టల బేగంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నంబరు 32లో ఉన్న ప్లాట్ నంబరు 55కు సంబంధించి షేక్ మస్తాన్ అనే వ్యక్తి టీజీ-బీపాస్ ద్వారా భవన నిర్మాణ అనుమతి పొందినట్లు అధికారులు తెలిపారు. అయితే సదరు స్థలానికి తన సోదరుడే అసలు యజమాని అని పేర్కొంటూ ఓ వ్యక్తి కూకట్‌పల్లి జోన్, మాదాపూర్ సర్కిల్-50 డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీంతో అనుమతి పొందేందుకు సమర్పించిన పత్రాలపై అధికారులు దృష్టి సారించారు.



పరిశీలనలో నకిలీ పత్రాల వ్యవహారం..

ఫిర్యాదు ఆధారంగా సంబంధిత రికార్డులను పరిశీలించిన అధికారులకు అనుమతి కోసం సమర్పించిన ఎల్ఆర్ఎస్ పత్రాల్లో అనుమానాస్పద అంశాలు కనిపించాయి. ఆ పత్రాలు సదరు స్థలానికి సంబంధించినవిగా కాకుండా వేరే వ్యక్తుల పేర్లతో జారీ అయినట్లు గుర్తించారు. అలాగే భవన నిర్మాణ అనుమతికి అవసరమైన యూఎల్‌సీ క్లియరెన్స్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా, దాని స్థానంలో కేవలం అక్నాలెడ్జ్‌మెంట్ మాత్రమే సమర్పించినట్లు అధికారులు గుర్తించారు. దీంతో అనుమతి పొందే సమయంలో వాస్తవాలను పూర్తిగా వెల్లడించకుండా, తప్పుడు లేదా సంబంధం లేని పత్రాలను సమర్పించినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

అనుమతి రద్దు.. అయినా నిర్మాణానికి యత్నం..

పత్రాల పరిశీలన అనంతరం నిబంధనలకు విరుద్ధంగా పొందినట్లు గుర్తించిన భవన నిర్మాణ అనుమతిని సీఎంసీ అధికారులు రద్దు చేశారు. అయితే అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా సదరు స్థలంలో నిర్మాణ పనులు కొనసాగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన అధికారులు పోలీసులను ఆశ్రయించారు.

డీసీ ఫిర్యాదుతో కేసు నమోదు..

నకిలీ ఎల్ఆర్ఎస్ పత్రాలను సమర్పించడం, అవసరమైన యూఎల్‌సీ క్లియరెన్స్ లేకుండానే భవన నిర్మాణ అనుమతి పొందడం, అనుమతి రద్దు చేసిన అనంతరం కూడా నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రయత్నించడం తదితర అంశాలపై మాదాపూర్ పోలీసులకు సర్కిల్-50 డిప్యూటీ కమిషనర్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

రికార్డులపై పోలీసుల ఆరా..

కేసు దర్యాప్తులో భాగంగా ఎల్ఆర్ఎస్ రికార్డులు, యూఎల్‌సీకి సంబంధించిన వివరాలు, టీజీ-బీపాస్‌లో సమర్పించిన పత్రాలు, భవన నిర్మాణ అనుమతి ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పోలీసులు పరిశీలిస్తున్నారు. స్థల యాజమాన్యానికి సంబంధించిన పత్రాలతోపాటు అనుమతి పొందిన విధానంపైనా ఆరా తీస్తున్నారు. నిర్మాణ పనులు కొనసాగించేందుకు జరిగిన ప్రయత్నాలపై కూడా వివరాలు సేకరిస్తున్నారు. దర్యాప్తులో వెలుగుచూసే వాస్తవాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

ఛత్తీస్‌గఢ్ ఝీరాం వ్యాలీ కేసులో 10 మందికి మరణశిక్ష

- 2013 నాటి మావోయిస్టు దాడి కేసులో కీలక తీర్పు
- కాంగ్రెస్ పరివర్తన్ ర్యాలీపై దాడిలో 32 మంది మృతి
- ముద్దాయిలను దోషులుగా నిర్ధారించిన ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం
- దాడి వెనుక నెట్‌వర్క్, కుట్రపై సాగిన దర్యాప్తు
- తదుపరి న్యాయపరమైన ప్రక్రియపై ఉత్కంఠ

జగదల్‌పూర్, సెప్టెంబర్ 16:

ఛత్తీస్‌గఢ్‌లోని ఝీరాం వ్యాలీ మావోయిస్టు దాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో 10 మందిని దోషులుగా నిర్ధారిస్తూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించినట్లు సమాచారం. 2013లో జరిగిన ఈ దాడి దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. కాంగ్రెస్ నిర్వహించిన పరివర్తన్ ర్యాలీని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు దాడికి పాల్పడ్డారు.

32 మంది మృతి

దాడి సమయంలో జరిగిన కాల్పులు, పేలుళ్లతో ర్యాలీ బృందం తీవ్రంగా నష్టపోయింది. ఈ ఘటనలో రాజకీయ నాయకులు, కార్యకర్తలు, భద్రతా సిబ్బంది సహా మొత్తం 32 మంది ప్రాణాలు కోల్పోయారు. నాటి ఛత్తీస్‌గఢ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నందకుమార్ పటేల్, మాజీ కేంద్ర మంత్రి విద్యాచరణ్ శుక్లా, మాజీ ఎంపీ మహేంద్ర కర్మతో పాటు పలువురు ఈ దాడికి బలయ్యారు. దీంతో ఝీరాం వ్యాలీ ఘటన ఛత్తీస్‌గఢ్ రాజకీయ చరిత్రలో విషాదకర సంఘటనగా నిలిచింది.

దీర్ఘకాలం సాగిన దర్యాప్తు

దాడి అనంతరం కేసు దర్యాప్తు కొనసాగింది. ఘటన వెనుక ఉన్న మావోయిస్టు నెట్‌వర్క్, దాడి ప్రణాళిక, పాల్గొన్న వ్యక్తులు, వారికి సంబంధించిన ఆధారాలను దర్యాప్తు సంస్థలు పరిశీలించాయి. నిందితులపై అభియోగాలు నమోదు చేసి న్యాయస్థానంలో విచారణ చేపట్టారు. దర్యాప్తులో సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర అంశాలను పరిశీలించిన అనంతరం కోర్టు తీర్పు వెలువరించింది.



తదుపరి న్యాయ ప్రక్రియ కీలకం

తాజా తీర్పులో 10 మందిని దోషులుగా నిర్ధారించి మరణశిక్ష విధించడం కేసులో కీలక మలుపుగా మారింది. అయితే మరణశిక్షకు సంబంధించిన తదుపరి న్యాయపరమైన ప్రక్రియ కొనసాగాల్సి ఉంటుంది. దోషులకు ఉన్న అప్పీల్ హక్కులు, పైస్థాయి న్యాయస్థానాల్లో జరిగే విచారణ వంటి అంశాలు తదుపరి పరిణామాలను నిర్ణయించనున్నాయి. న్యాయపరమైన ప్రక్రియ పూర్తయ్యే వరకు తీర్పుకు సంబంధించిన తదుపరి దశలు కొనసాగుతాయి.

శ్రీదేవి చెన్నై ఆస్తిపై సుప్రీంకోర్టు ఆదేశాలు

- 4.77 ఎకరాల స్థలంపై దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం
- శ్రీదేవి కుటుంబానికి వ్యతిరేకంగా ముదలియార్ కుటుంబ వారసుల పిటిషన్
- మద్రాస్ హైకోర్టు తీర్పును సవాల్ చేసిన శివగామి
- ఆస్తిపై యథాతథ స్థితి కొనసాగించాలని సుప్రీంకోర్టు ఆదేశం
- మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారానికి ఇరువర్గాలు ప్రయత్నించాలని సూచన
- తదుపరి విచారణ డిసెంబర్ 18కు వాయిదా

చెన్నై, సెప్టెంబరు 16:



దివంగత నటి శ్రీదేవికి సంబంధించిన చెన్నై ఆస్తి వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. ఈస్ట్ కోస్ట్ రోడ్డులోని 4.77 ఎకరాల స్థలంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. తదుపరి విచారణ వరకు ప్రస్తుత పరిస్థితిని యథాతథంగా కొనసాగించాలని ఆదేశించింది. ఇరువర్గాలు సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించుకునే అవకాశాన్ని పరిశీలించాలని సూచించింది.

1988లో కొనుగోలు

శ్రీదేవి 1988లో ముదలియార్ కుటుంబం నుంచి ఈ స్థలాన్ని కొనుగోలు చేశారు. ఆమె మరణం తర్వాత 2023లో కుటుంబ సభ్యులు ఆస్తి మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అదే సమయంలో ముదలియార్ రెండో భార్య పిల్లలైన ఎం.సి. శివగామి, ఆమె సోదరుడు ఆస్తిలో తమకూ హక్కు ఉందంటూ చెంగల్పట్టు కోర్టులో సివిల్ కేసు వేశారు.

హైకోర్టు తీర్పుపై అప్పీల్

ఈ కేసును కొట్టివేయాలని శ్రీదేవి భర్త బోనీ కపూర్, కుమార్తెలు జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ముదలియార్ మొదటి భార్య జీవించి ఉండగానే రెండో వివాహం చేసుకున్నందున, రెండో భార్య పిల్లలకు ఆస్తిపై చట్టపరమైన వారసత్వ హక్కు ఉండదని వారి తరఫు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలను అంగీకరించిన హైకోర్టు, శివగామి దాఖలు చేసిన సివిల్ కేసును కొట్టివేసింది.

హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ శివగామి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేసు ప్రాథమిక దశలో ఉండగానే హైకోర్టు లోతైన విచారణ జరిపిందని ఆమె తరఫు న్యాయవాది వాదించారు. మరోవైపు కపూర్ కుటుంబం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ.. 1988లో జరిగిన కొనుగోలుపై ఇన్నేళ్ల తర్వాత వివాదం లేవనెత్తడాన్ని ప్రస్తావించారు. పిటిషనర్లు 1995, 1999లోనే మేజర్లుగా మారినప్పటికీ, చాలా కాలం తర్వాత కేసు వేశారని పేర్కొన్నారు.

మధ్యవర్తిత్వానికి అవకాశం

ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీంకోర్టు, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది. ఇందుకోసం విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తిని మధ్యవర్తిగా నియమిస్తామని తెలిపింది. అప్పటివరకు ఆస్తిపై ఎలాంటి మార్పులు చేయకుండా యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 18కు వాయిదా వేసింది.

అనంత్ నాగ్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

- 2024 సంవత్సరానికి పురస్కారానికి ఎంపికైన ప్రముఖ నటుడు

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 16:


ప్రముఖ నటుడు అనంత్ నాగ్‌కు ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు దక్కింది. 2024 సంవత్సరానికి గాను ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సమాచారం. భారతీయ సినీ రంగానికి అందించిన విశిష్ట సేవలు, నటుడిగా చేసిన కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. దశాబ్దాలుగా సినీ రంగంలో కొనసాగుతున్న అనంత్ నాగ్ సహజ నటనతో ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్నారు.

కన్నడ చిత్ర పరిశ్రమలో ప్రత్యేక ముద్ర

అనంత్ నాగ్ ప్రధానంగా కన్నడ చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేశారు. కథానాయకుడిగా, సహాయ నటుడిగా, విభిన్న పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను మెప్పించారు. సినిమాలతో పాటు రంగస్థలం, సాంస్కృతిక రంగాల్లోనూ ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సాధారణ పాత్రలను సైతం తన నటనా ప్రతిభతో గుర్తుండిపోయేలా చేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.

ఇతర భాషల్లోనూ నటన


కన్నడ సినిమాతో పాటు ఇతర భాషల చిత్రాల్లోనూ అనంత్ నాగ్ నటించారు. తెలుగు ప్రేక్షకులకు కూడా ఆయన సుపరిచితమే. సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో



భాగమై, విభిన్న తరాల ప్రేక్షకులతో అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు. నటనలో సహజత్వం, సంభాషణల్లో స్పష్టత, పాత్రకు అనుగుణంగా తనను తాను మార్చుకునే నైపుణ్యం ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చాయి.

ప్రతిష్ఠాత్మక గౌరవం

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాల్లో ఒకటిగా పరిగణిస్తారు. భారతీయ సినిమా అభివృద్ధికి విశేషంగా సేవలందించిన ప్రముఖులకు ఈ గౌరవాన్ని అందిస్తారు. అనంత్ నాగ్‌కు ఈ పురస్కారం లభించడం ఆయన సుదీర్ఘ సినీ ప్రస్థానానికి మరో గుర్తింపుగా నిలిచింది. ఆయన అభిమానులు, సినీ ప్రముఖులు అభినందనలు తెలియజేస్తున్నారు.



యూపీఐ ఎండీఆర్ ఛార్జీలపై కేంద్రం స్పష్టత

- విదేశీ ఒత్తిళ్లు లేవని ఆర్థిక శాఖ వెల్లడి!
- స్వతంత్రంగా తీసుకున్న నిర్ణయమన్న కేంద్ర ప్రభుత్వం

న్యూదిల్లీ, సెప్టెంబర్ 16

యూపీఐ లా వాదేవీలపై నేషనల్ పేమెంట్స్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా మర్చంట్ డి స్కౌంట్ రేటును విధించడంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇందులో ఎలాంటి విదేశీ ఒత్తిళ్లు లేవని.. తాము స్వతంత్రంగా తీసుకున్న నిర్ణయమని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఆర్థికంగా నిలదొక్కుకోగలిగే.. అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను సృష్టించడమే ఈ కొత్త విధానం వెనుక ఉన్న లక్ష్యమని పేర్కొంది. స్వయం సమృద్ధి, సమ్మిళితమైన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను అభివృద్ధి చేయడా నికే ఈ ఆలోచన చేసినట్లు తెలిపింది. రూ.2వేల్లోపు లావాదేవీలకు ఎలాంటి ఛార్జీలూ వర్తించబోవని, ఆపైబడిన నిర్దిష్ట లావాదేవీలకు మాత్రం 0.4 శాతం ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని ఎన్పీసీఐ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.



కంటతడి పెట్టిన నిర్మలా సీతారామన్

- బెంగళూరులో ఎంఎస్ సుబ్బులక్ష్మి 110వ జయంతి వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర ఆర్థిక మంత్రి
- ప్రసంగం మధ్యలో భావోద్వేగానికి గురైన నిర్మలా సీతారామన్
- సుబ్బులక్ష్మి గాత్రం దైవిక అనుభూతి అన్న మంత్రి
- భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటిన మహనీయురాలిగా ప్రశంసలు

బెంగళూరు, సెప్టెంబరు 16:

భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి 110వ జయంతి వేడుకల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భావోద్వేగానికి గురయ్యారు. బుధవారం బెంగళూరులో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె.. సుబ్బులక్ష్మిని స్మరించుకుంటూ ప్రసంగిస్తుండగా ఒక్కసారిగా గొంతు పూడుకుపోయింది. కంటతడి పెట్టుకోవడంతో కార్యక్రమానికి హాజరైనవారు కూడా ఉద్వేగానికి లోనయ్యారు.

సుబ్బులక్ష్మి సంగీత సేవలకు ప్రశంసలు

కర్ణాటక సంగీతానికి ఎంఎస్ సుబ్బులక్ష్మి అందించిన సేవలను నిర్మలా సీతారామన్ కొనియాడారు. ఆమె గాత్రం కేవలం సంగీతం కాదని.. దైవిక అనుభూతిని కలిగించే శక్తి అని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంగీత వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటడంలో సుబ్బులక్ష్మి పాత్ర చిరస్మరణీయమని అన్నారు.

నిరాడంబర జీవితం

గుర్తుచేసుకుని భావోద్వేగం

సుబ్బులక్ష్మి ప్రతిభతో పాటు ఆమె నిరాడంబర జీవితాన్ని కూడా మంత్రి గుర్తుచేసుకున్నారు. ఆమె గొప్పతనాన్ని వివరిస్తున్న సమయంలో నిర్మలా సీతారామన్ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

పాక్ కేంద్రంగా షాజాద్ భట్టి నెట్‌వర్క్.. ఉగ్ర సంస్థగా గుర్తింపు

- యూఏపీఏ కింద నిషేధిత ఉగ్ర సంస్థగా కేంద్రం ప్రకటన
- తొలి షెడ్యూల్‌లో 46వ సంస్థగా ఎస్‌బీఎన్ నమోదు
- ఆయుధాలు, పేలుడు పదార్థాలు, డ్రగ్స్ అక్రమ రవాణా
- యువత, స్థానిక నేరస్థులను ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు ఆరోపణ
- డిజిటల్ వేదికలపై విద్వేషపూరిత ప్రచారానికి పాల్పడుతున్నట్లు వెల్లడి
- ఇతర నిషేధిత సంస్థలతో కలిసి నిధుల సమీకరణకు పాల్పడుతున్నట్లు కేంద్రం పేర్కొంది

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:

పాకిస్థాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న షాజాద్ భట్టి నెట్‌వర్క్ (ఎస్‌బీఎన్)ను కేంద్ర ప్రభుత్వం చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. యూఏపీఏలోని సెక్షన్ 35(1)(ఏ) ప్రకారం తొలి షెడ్యూల్‌లో ఎస్‌బీఎన్‌ను చేర్చుతూ కేంద్ర హోంశాఖ బుధవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఆ జాబితాలో ఎస్‌బీఎన్ 46వ సంస్థగా నమోదైంది.

సరిహద్దు అక్రమ రవాణా


షాజాద్ భట్టి నెట్‌వర్క్ సరిహద్దుల మీదుగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదకద్రవ్యాలను అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్రం పేర్కొంది. అమాయక యువత, స్థానిక నేరస్థులను ప్రలోభాలకు గురిచేసి ఉగ్రవాద కార్యకలాపాల్లోకి దింపుతున్నట్లు తెలిపింది. ఇతర నిషేధిత సంస్థలతో కలిసి దేశ వ్యతిరేక కార్యకలాపాలకు వనరులను సమీకరిస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

డిజిటల్ వేదికలపై విద్వేష ప్రచారం

దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, మత సామరస్యానికి విఘాతం కలిగించేలా డిజిటల్ కమ్యూనికేషన్ వేదికల ద్వారా రెచ్చగొట్టే సందేశాలు, విద్వేషపూరిత కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నట్లు కేంద్రం ఆరోపించింది. ఎస్‌బీఎన్ సభ్యులపై యూఏపీఏతో పాటు భారతీయ న్యాయ సంహిత, ఆయుధాల చట్టం, పేలుడు పదార్థాల చట్టాలు, ఐటీ చట్టం తదితర చట్టాల కింద పలు కేసులు నమోదైనట్లు నోటిఫికేషన్ వెల్లడించింది.

‘ది ప్యారడైజ్’ ప్రమోషన్స్

‘జడల్ జమానా షురూ’



సెప్టెంబర్ 17 నుంచి నాని నటిస్తున్న ‘ది ప్యారడైజ్’ సినిమా ప్రచార జోరు మొదలు కానుంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్న నేపథ్యంలో చిత్ర బృందం భారీ ప్రీ రిలీజ్ టూర్‌కు శ్రీకారం చుట్టింది. ‘జడల్ జమానా షురూ’ అంటూ ప్రకటించిన ఈ ప్రచార కార్యక్రమాల్లో నాని స్వయంగా పాల్గొననున్నారు. సెప్టెంబర్ 17న చెన్నైలో అభిమానులు, మీడియాతో ముచ్చటించనున్న నాని.. 18న బెంగళూరులో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. 19న కొచ్చిలో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం 21న హైదరాబాద్‌లో భారీ ప్రీ రిలీజ్ వేడుకతో ఈ పర్యటన ముగియనుంది ఇప్పటికే విడుదలైన ‘ది ప్యారడైజ్’ ప్రచార చిత్రాలు, టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఈ నేపథ్యంలో నాని వరుసగా ప్రధాన నగరాల్లో పర్యటిస్తూ సినిమాను ప్రమోట్ చేయనుండటంతో అంచనాలు మరింత పెరుగుతున్నాయి. మరోవైపు ‘జడల్ జమానా’ మొదలైందంటూ చిత్ర బృందం చేసిన ప్రకటనతో అభిమానుల్లో సందడి నెలకొంది.




రూ.1000 కోట్ల క్లబ్‌లో

మమితా బైజు

సౌత్‌లో ప్రస్తుతం మమితా బైజు పేరు మారుమోగుతోంది. తక్కువ సమయంలోనే స్టార్‌డమ్ అందుకున్న ఈ భామ.. ఏడాది తిరగకుండానే ఆమె నటించిన సినిమాల కలెక్షన్లు కలిపి రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరినట్లు ప్రచారం జరుగుతోంది. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా ఆమె పోషించిన పాత్రలు ప్రత్యేకంగా నిలుస్తుండటం విశేషం. విజయ్ ‘జన నాయగన్’, సూర్య ‘విశ్వనాథ్ అండ్ సన్స్’, ‘బెత్లహోం కుటుంబ యూనిట్’, ప్రదీప్ రంగనాథ్‌తో ‘డ్యూడ్’, ధనుష్‌తో ‘కర’ చిత్రాల్లో మమిత నటించారు. వీటిలో కొన్ని చిత్రాలు బాక్సాఫీస్ వద్ద విజయవంతం కాగా, మరికొన్ని ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. అయితే ఆయా సినిమాల్లో మమితా బైజు పాత్రలు, నటన మాత్రం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వరుస అవకాశాలతో సౌత్‌లో తన క్రేజ్‌ను ఆమె మరింత పెంచుకుంటున్నారు.


డింపుల్ హయాతి స్పెషల్ సాంగ్..

విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం ‘ఆదర్శకుటుంబం’. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఇటీవల విడుదలైన టీజర్‌లో సాధారణ బ్యాంకు ఉద్యోగి పాత్రలో వెంకటేష్‌ను త్రివిక్రమ్ చూపించిన తీరు ఆకట్టుకుంది. భార్య చేసిన అప్పులతో ఇబ్బందులు పడే వ్యక్తికి లాటరీ తగిలితే ఏం జరుగుతుందనే ఆసక్తికరమైన అంశాన్ని కామెడీతో మేళవించినట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. నారా రోహిత్, నివేథా పేతురాజ్, యువినా పార్థవి, రాజా ఫ్రైవల్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మరో ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. క్రేజీ బ్యూటీ డింపుల్ హయాతి కూడా ఈ ప్రాజెక్టులో భాగమైనట్లు సమాచారం. ముఖ్యంగా సినిమాలో ఓ ప్రత్యేక గీతం ఉండబోతుందని, ఇందులో డింపుల్ హయాతితో పాటు నివేథా పేతురాజ్ కూడా సందడి చేయనున్నారని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



డిసెంబర్ రేసు నుంచి ‘ఫౌజీ’ వాయిదా?

రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా పీరియాడిక్ యాక్షన్ డ్రామా ‘ఫౌజీ’ విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలుత డిసెంబర్ 3న సినిమాను విడుదల చేయాలని భావించినప్పటికీ, సీజీఐ, గ్రాఫిక్స్ పనులు పూర్తికాకపోవడంతో డిసెంబర్ రిలీజ్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవుట్‌పుట్ విషయంలో దర్శకుడు హను రాఘవపూడి రాజీపడకపోవడంతో మరింత సమయం అవసరమవుతున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం. దీంతో 2027 జనవరి 26న ‘ఫౌజీ’ని విడుదల చేసే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే సంక్రాంతి బరిలో విడుదలయ్యే సినిమాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. మరోవైపు మార్చి 2027లో విడుదల కావాల్సిన ప్రభాస్ **‘స్పిరిట్’**పై కూడా ‘ఫౌజీ’ రిలీజ్ మార్పు ప్రభావం చూపే అవకాశమున్నట్లు టాలీవుడ్‌లో చర్చ జరుగుతోంది.



వినాయక చవితి వేడుకల్లో మెరిసిన

అలియా భట్

ముంబై: బాలీవుడ్ నటి అలియా భట్ వినాయక చవితి వేడుకల్లో సంప్రదాయ అందంతో ఆకట్టుకున్నారు. అంబానీ నివాసంలో జరిగిన గణేశ్ చతుర్థి వేడుకలకు హాజరైన ఆమె ప్రత్యేకంగా డిజైన్ చేసిన హౌస్ ఆఫ్ మసాబా సిల్వర్-గ్రీన్ టిష్యూ చీరలో మెరిశారు. బంగారు ఎంబ్రాయిడరీ అంచులతో ఉన్న చీరకు స్ట్రక్చర్డ్ స్ట్రాప్‌లెస్ కార్సెట్ బ్లౌజ్‌ను జత చేశారు. చాంద్‌బాలీ చెవిపోగులు, వింటేజ్ తరహా కఫ్‌లు, ఉంగరాలతో అలియా తన లుక్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకున్నారు. బిందీ, బ్రాంజ్ టోన్ స్మోకీ ఐ మేకప్, మధ్య పాపిట తీసి వదిలేసిన వేవీ హెయిర్‌స్టైల్ ఆమె సంప్రదాయ లుక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన ‘ఆల్ఫా’ ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వసూళ్లు సాధించకపోవడంతో అలియా నటనతో పాటు ఆమె లుక్‌పై కూడా చర్చ జరిగింది. తాజాగా సంప్రదాయ చీరలో కనిపించడం ద్వారా మరోసారి తన సహజమైన గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకున్నారు. ఈ ఫెస్టివ్ లుక్‌పై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.
ఇక సినిమాల విషయానికొస్తే.. అలియా నిర్మాతగా వ్యవహరిస్తున్న కమింగ్-ఆఫ్-ఏజ్ రొమాంటిక్ కామెడీ ‘డోంట్ బీ షై’ సెప్టెంబర్ 25, 2026న అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

సిరి

People's Voice వార్తపత్రిక

గురువారం
సెప్టెంబర్-17-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 250

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 4

ప్రయాణికుల ఇబ్బందులు మాజీ ఎమ్మెల్యేకు తెలియవా?

- ఆయన వ్యాఖ్యలు ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమే
- బైపాస్ రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ సరైనదే
- భవిష్యత్ అవసరాల కోసమే 80 అడుగుల రోడ్డు
- 50 అడుగుల రోడ్డుతో సమస్య శాశ్వతంగా తీరదు
- మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి

3



ఆరుగురిని మింగిన నేరేడు చెరువు!

వినాయక నిమజ్జనంలో విషాదం



ఆరుగురు విద్యార్థులు మృతి.. పెద్దకంజర్ల గ్రామంలో ఘటన

మృతులంతా శిరీష చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులుగా గుర్తింపు

భక్తితో అంగరంగ వైభవంగా సాగిన నిమజ్జనోత్సవం విద్యార్థుల పాలిట మృత్యుకుహరంగా మారింది. అప్పటి వరకు తమతో ఉన్న స్నేహితులు మృత్యువాత పడడంతో తోటి విద్యార్థులు జీర్ణించుకోలేక విలపించారు. వినాయక నిమజ్జనోత్సవంలో చెరువులో మునిగి ఆరుగురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో చోటుచేసుకుంది. వినాయక నిమజ్జనం కోసం నేరేడు చెరువులోకి దిగిన ఆరుగురు విద్యార్థులు నీటిలో మునిగి మృతి చెందారు. ఈ ఘటనతో విద్యార్థుల కుటుంబాలు, తోటి విద్యార్థుల్లో తీవ్ర విషాదం నెలకొంది. మృతులను నర్సింహరాజు, సుమంత్ (డిప్లొమా ద్వితీయ సంవత్సరం), గణేష్ (డిప్లొమా ద్వితీయ సంవత్సరం), ఉదయ్ కిరణ్ (డిప్లొమా తృతీయ సంవత్సరం), శ్యామ్ కుమార్ (డిప్లొమా ప్రథమ సంవత్సరం), సిద్ధార్థ్ (10వ తరగతి)గా గుర్తించారు. వీరంతా శివనగర్ చౌరస్తా, పెద్దకంజర్లలోని శిరీష చారిటబుల్ ట్రస్ట్‌లో విద్యనభ్యసిస్తున్నట్లు సమాచారం.

రామచంద్రపురం/పటాన్‌చెరు, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):



2



చిరుత భయంతో తూప్రాన్ జనం!



- అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న రైతులు
- తూప్రాన్ మండలంలో చిరుతపులి సంచారం
- లేగ దూడలపై వరుస దాడులు
- నిద్రావస్థలో అటవీశాఖ అధికారులు
- పదేళ్ళ చిరుత పులి మృతి చెందడంపై విమర్శలు

4



తూప్రాన్, సెప్టెంబర్ 16 (సిరిన్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో చిరుతపులి కదలికలతో అటవీ సరిహద్దు గ్రామాలు అల్లాడిపోతుంటే, అటవీ శాఖ మాత్రం మొద్దునిద్ర వీడటం లేదు. పొలాల వద్ద పులి అడుగుజాడలు స్పష్టంగా కనిపిస్తున్నా, జనావాసాల్లోకి వచ్చే ప్రమాదం పొంచి ఉన్నా.. కనీసం బోన్లు ఏర్పాటు చేయడంలోనూ, నిఘా పెట్టడంలోనూ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అని స్థానికులు నిలదీస్తున్నారు.

కూల్చివేతలు లేకుండా బైపాస్ రోడ్డు అభివృద్ధి చేస్తాం

- 80 అడుగుల రోడ్డు కోసం 180 భవనాలు కూల్చడం కరెక్టేనా?
- రూ.18 కోట్లు నిధులు తెచ్చింది నేను పనులు ఆపించేది లోకల్ ఎమ్మెల్యే
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



2

ఆరుగురిని మింగిన నేరేడు చెరువు!

వినాయక నిమజ్జనంలో విషాదం

ఆరుగురు విద్యార్థులు మృతి.. పెద్దకంజర్ల గ్రామంలో ఘటన
మృతులంతా శిరీష చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులుగా గుర్తింపు



రామచంద్రపురం/పటాన్‌చెరు, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్): భక్తితో అంగరంగ వైభవంగా సాగిన నిమజ్జనోత్సవం విద్యార్థుల పాలిట మృత్యుకుహరంగా మారింది. అప్పటి వరకు తమతో ఉన్న స్నేహితులు మృత్యువాత పడడంతో తోటి విద్యార్థులు జీర్ణించుకోలేక విలపించారు. వినాయక నిమజ్జనోత్సవంలో చెరువులో మునిగి ఆరుగురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో చోటుచేసుకుంది. వినాయక నిమజ్జనం కోసం నేరేడుచెరువులోకి దిగిన ఆరుగురు విద్యార్థులు నీటిలో మునిగి మృతి చెందారు. ఈ ఘటనతో విద్యార్థుల కుటుంబాలు, తోటి విద్యార్థుల్లో తీవ్ర విషాదం నెలకొంది. మృతులను నర్సింహరాజు, సుమంత్ (డిప్లొమా ద్వితీయ సంవత్సరం), గణేష్ (డిప్లొమా ద్వితీయ సంవత్సరం), ఉదయ్ కిరణ్ (డిప్లొమా తృతీయ సంవత్సరం), శ్యామ్ కుమార్ (డిప్లొమా ప్రథమ సంవత్సరం), సిద్ధార్థ్ (10వ తరగతి)గా గుర్తించారు. వీరంతా శివనగర్ చౌరస్తా, పెద్దకంజర్లలోని శిరీష చారిటబుల్ ట్రస్ట్‌లో విద్యనభ్యసిస్తున్నట్లు సమాచారం. ట్రస్ట్‌లో సుమారు 70 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. ఒకటో తరగతి నుంచి పాలిటెక్నిక్, బీటెక్ వరకు విద్య అందిస్తున్నట్లు సమాచారం. తల్లిదండ్రులు లేని విద్యార్థులను ట్రస్ట్‌లో చేర్చుకుని విద్య, వసతి కల్పిస్తున్నట్లు తెలిసింది. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన కృష్ణంరాజు తన కుమార్తె శిరీష పేరుతో ఈ ట్రస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు స్థానికంగా సమాచారం.

చెరువు లోతుపై అనుమానాలు...

ప్రాథమిక సమాచారం ప్రకారం.. చెరువులో మట్టి కోసం గుంతలు తీసినట్లు తెలుస్తోంది. వాటిని





విద్యార్థులు గమనించకుండా లోతైన ప్రాంతంలోకి వెళ్లి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈత రాక పోవడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం. అయితే ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు అధికారుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. మృతదేహాలను పటాన్‌చెరులోని ప్రాచీన్ గ్లోబల్ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థుల మృతి పట్ల పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆస్పత్రికి చేరుకుని మృతదేహాలకు నివాళులర్పించారు. గురువారం ఉదయం 10 గంటలలోపు పోస్టుమార్టం పూర్తి చేసి, అనంతరం మృతదేహాలను వారి స్వస్థలాలకు అంబులెన్సుల్లో తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం తన సొంత నిధులతో అంబులెన్సులను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సైబరాబాద్ డీసీపీ శ్రీనివాస్ కూడా ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.





- 80 అడుగుల రోడ్డు కోసం 180 భవనాలు కూల్చడం కరెక్టేనా?
- రూ.18 కోట్లు నిధులు తెచ్చింది నేను.. పనులు ఆపించేది లోకల్ ఎమ్మెల్యే
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి





కూల్చివేతలు లేకుండా బైపాస్ రోడ్డు అభివృద్ధి చేస్తాం

సంగారెడ్డి, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్): సంగారెడ్డి బైపాస్ రోడ్డు అభివృద్ధిలో ఎలాంటి కూల్చివేతలకు తావులేకుండా, ప్రజలకు, వ్యాపారులకు నష్టం జరగకుండా రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఆయన హెచ్ఎండీఏ, మున్సిపల్ అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కాలినడకన పర్యటించారు. బసవేశ్వర విగ్రహం నుంచి ఎల్ఐసీ కార్యాలయం వరకు కలియతిరుగుతూ, ప్రస్తుతం ఉన్న రహదారి విస్తీర్ణంపై అధికారులతో కలిసి మూలమూలన కొలతలు తీయించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సంగారెడ్డి బైపాస్ రోడ్డు అభివృద్ధి కోసం తాను స్వయంగా రూ.18 కోట్ల నిధులను మంజూరు చేయించి తీసుకువచ్చానని తెలిపారు. ప్రజలకు, చిన్న వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి జరగాలన్నదే తన ఏకైక ఉద్దేశమని అన్నారు. అయితే లోకల్ ఎమ్మెల్యే మాత్రం ఎలాంటి క్షేత్రస్థాయి అవగాహన లేకుండా 80 అడుగుల రోడ్డు కోసం సుమారు 180 భవనాలు కూల్చివేయాలని పట్టుబడుతున్నారని మండిపడ్డారు. 80 అడుగుల రోడ్డు వేయాలంటే ఏకంగా 180 భవనాలు తొలగించాల్సి వస్తుంది. బాధితులందరికీ ప్రభుత్వ పరంగా కోట్లలో నష్టపరిహారం చెల్లించడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యమవుతుందా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఎలాంటి కూల్చివేతలు లేకుండా 50 అడుగుల రోడ్డును అత్యంత సులువుగా అభివృద్ధి చేయవచ్చని, దీనివల్ల ప్రజల ఇళ్లు, దుకాణాలు, మెట్లు తొలగించాల్సిన అవసరమే ఉండదని స్పష్టం చేశారు. ప్రజలకు నష్టం కలిగించే నిర్ణయాల కంటే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలని సూచించారు.

ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహం

నేను రూ.18 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేస్తుంటే.. స్థానిక ఎమ్మెల్యే మాత్రం ఇంట్లో కూర్చొని అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. హెచ్ఎండీఏ కమిషనర్‌కు, విజిలెన్స్‌కు ఫిర్యాదులు చేస్తూ పనులను అడ్డుకుంటున్నారు. దీనివల్ల సక్రమంగా పనిచేయాల్సిన అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని జగ్గారెడ్డి విమర్శించారు. బైపాస్ రోడ్డు అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యేకు నిజంగానే 80 అడుగుల రోడ్డు అవసరమనిపిస్తే.. దమ్ముంటే ప్రజల మధ్యకు రావాలని, నేరుగా బైపాస్ రోడ్డులోని ప్రజల వద్దకు వచ్చి కూల్చివేతలపై మాట్లాడాలని సవాల్ విసిరారు. అభివృద్ధి పేరుతో ప్రజల పొట్టకొట్టి ఆస్తి నష్టం కలిగించడం కాకుండా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రహదారి విస్తరణ చేపట్టడమే తన ధ్యేయమని ఆయన తేల్చిచెప్పారు.



ప్రయాణికుల ఇబ్బందులు మాజీ ఎమ్మెల్యేకు తెలియవా?

- ఆయన వ్యాఖ్యలు ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమే
- బైపాస్ రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ సరైనదే
- భవిష్యత్ అవసరాల కోసమే 80 అడుగుల రోడ్డు
- 50 అడుగుల రోడ్డుతో సమస్య శాశ్వతంగా తీరదు
- మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి

సంగారెడ్డి, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):
సంగారెడ్డి బైపాస్ రోడ్డు అభివృద్ధి విషయంలో మాజీ ఎమ్మెల్యే చేస్తున్న వ్యాఖ్యలు కేవలం ప్రజల అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నమేనని మాజీ సీడీసీ చైర్మన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి మండిపడ్డారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, రామప్ప, కౌన్సిలర్లు పొన్న రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. వ్యక్తిగత విమర్శలు, అనవసర ఆరోపణలు మానుకుని సంగారెడ్డి ప్రజలు రోజూ ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడితే ప్రయోజనకరంగా ఉంటుందని హితవు పీకారు. బైపాస్ రోడ్డుపై ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు, గుంతలు, ట్రాఫిక్ సమస్యలు మాజీ ఎమ్మెల్యేకు తెలియవా అని ప్రశ్నించారు. బైపాస్ రోడ్డు పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలన్నదే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ అని స్పష్టం చేశారు. కేవలం 50 అడుగుల రోడ్డుతో సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందా? లేక భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని 80 అడుగుల ఉన్న చోట 80 అడుగులు, 60 అడుగులు ఉన్నచోట 60 అడుగుల చొప్పున రోడ్డును నిర్మించి ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం చూపాలా అనేది ప్రజలే ఆలోచించాలని కోరారు. మొన్న ముఖ్యమంత్రి సంగారెడ్డికి వచ్చినప్పుడు ఐబీ ఆవరణలో రోడ్డు పనుల కోసం గోడలు కూల్చి, ఆగమేఘాల మీద పనులు చేపట్టిన ప్పుడు ప్రజల ప్రయోజనాలు గుర్తుకు రాలేదా అని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో సంగారెడ్డి పట్టణంలోని ప్రతి వార్డుకు రూ.8 కోట్ల అభివృద్ధి నిధులు ఇస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటని నిలదీశారు. గతంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కృషితో రూ.50 కోట్లు తెచ్చి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. సంగారెడ్డి ప్రజలకు కావాల్సింది రాజకీయ విమర్శలు కాదని, మాటలు కాకుండా పనులు, హామీలు కాకుండా నిధులు, ప్రచారం కంటే నాణ్యమైన రోడ్లు కావాలని పేర్కొన్నారు. రోడ్డు పనులను వేగంగా పూర్తి చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, గుంతలను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌పై అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు లాడే మల్లేశం, నవీన్, సురేష్, కసిని శ్రీకాంత్, విఠల్, వజిత్ తదితరులు పాల్గొన్నారు.

లోదా సామాజిక వర్గం స్థితిగతులపై రాష్ట్ర బీసీ కమిషన్ విచారణ

- సిర్గాపూర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్

సిర్గాపూర్, సెప్టెంబర్ 16: తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో లోదా సామాజిక వర్గం ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా, వృత్తి, జీవన పరిస్థితులను తెలుసుకునేందుకు బుధవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం కడప్పల్ గ్రామం రైతు వేదికలో, నిజాంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలలో క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారు. బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్. కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, డాక్టర్ బాలలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, లోధా సామాజిక వర్గ ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ మాట్లాడుతూ లోధా సామాజిక వర్గానికి చెందిన ప్రజలను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలని కోరుతూ గత కొన్ని సంవత్సరాలుగా కమిషన్‌కు వినతులు అందుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా సామాజిక వర్గాల ప్రజలు రాష్ట్రంలో ఎక్కడెక్కడ నివసిస్తున్నారు, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు, సంప్రదాయాలు, వృత్తులు, విద్యా స్థితిగతులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో



లోధా సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఉన్నట్లు తమ పరిశీలనలో వెల్లడైందని, కొన్ని ప్రాంతాల్లో వారికి బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతున్నప్పటికీ సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు రావడం లేదని కోరుతూ వినతులు అందినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం, నిజాం సంస్థానం భారతదేశంలో విలీనమైన తరువాత ఈ సామాజిక వర్గానికి సంబంధించిన వివరాలు, ఆధారాలను సరైన రీతిలో సమర్పించడంలో లోపాలు ఉన్నాయన్న అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయి విచారణలో భాగంగా లోధా సామాజిక వర్గ ప్రజల కుటుంబ పరిస్థితులు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, వృత్తులు, జీవన విధానం, పిల్లల విద్య తదితర అంశాలను నమోదు చేసుకుంటున్నట్లు చైర్మన్ తెలిపారు. విచారణ అనంతరం సమగ్ర సమాచారాన్ని క్రోడీకరించి ప్రభుత్వానికి, సంబంధిత శాఖలకు నివేదిక సమర్పిస్తామని చెప్పారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు అనేక అవకాశాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2021 నుంచి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈడబ్ల్యూఎస్ కోటాలో 10 శాతం రిజర్వేషన్ అమల్లో ఉందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నారాయఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి మాట్లాడుతూ లోధా సామాజిక వర్గ ప్రజలు తమ సమస్యలను, స్థితిగతులను విచారించడానికి బీసీ కమిషన్ రావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ మండల స్థాయిలో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని, లోధా సామాజిక వర్గం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి ప్రభుత్వ పథకాల వివరాలను తెలుసుకుని అర్హత మేరకు లబ్ధి పొందాలని సూచించారు. నారాయణ ఖేడ్ డివిజన్ లో ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం కొనసాగుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. పేరెంట్స్ కమిటీ సమావేశాలకు హాజరై పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, డీఎస్పీ, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో, సర్పంచ్‌లు, లోధా సామాజిక వర్గ పెద్దలు, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చిరుత భయంతో తూప్రాన్ జనం!

- అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న రైతులు
- తూప్రాన్ మండలంలో చిరుతపులి సంచారం
- లేగ దూడలపై వరుస దాడులు
- నిద్రావస్థలో అటవీశాఖ అధికారులు
- పదేళ్ళ చిరుత పులి మృతి చెందడంపై విమర్శలు

తూప్రాన్, సెప్టెంబర్ 16 (సిరిన్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో చిరుతపులి కదలికలతో అటవీ సరిహద్దు గ్రామాలు అల్లాడిపోతుంటే, అటవీ శాఖ మాత్రం మొద్దునిద్ర వీడటం లేదు. పొలాల వద్ద పులి అడుగుజాడలు స్పష్టంగా కనిపిస్తున్నా, జనావాసాల్లోకి వచ్చే ప్రమాదం పొంచి ఉన్నా.. కనీసం బోన్లు ఏర్పాటు చేయడంలోనూ, నిఘా పెట్టడంలోనూ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అని స్థానికులు నిలదీస్తున్నారు.





తూప్రాన్ మండలంలోని పలు గ్రామాల్లో చిరుత పులుల సంచారం రైతులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా లేగ దూడలు, మేకలు, గొర్రెలపై చిరుత పులులు దాడి చేసి చంపుతున్నా అటవీశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గుండ్రెడ్డిపల్లి, దాతర్ పల్లి, ఇస్లాంపూర్, మల్కాపూర్, కోనాయపల్లి శివారు అటవీ ప్రాంతాల్లో ఈ దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మంగళవారం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన రాజు అనే రైతుకు చెందిన లేగ దూడను చిరుత దాడి చేసి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి తిని కళేబరాలను పదిలి వెళ్లిందని బోరున విలపించాడు. ఇప్పటి వరకు దాదాపు ఐదుకు పైగా లేగ దూడలు, పదుల సంఖ్యలో మేకలు, గొర్రెలు చిరుత దాడిలో మృత్యువాత పడ్డాయని రైతులు చెబుతున్నారు.

పట్టించుకోని అటవీశాఖాధికారులు

చిరుత దాడులపై గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు వచ్చి చూసి వెళ్లడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోనులు ఏర్పాటు చేయాలని, పగటిపూట అడవుల్లో గస్తీ తిరగాలని, రాత్రిపూట సోలార్ లైట్లు, సైరన్ లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అటవీశాఖ వారు నష్టపరిహారం ఇవ్వరు కనీసం చిరుతలనైన పట్టుకోవాలని బాధిత రైతులు పాడి పరిశ్రమ నిర్వాహకులు వాపోయారు. పశువుల మీదే కాకుండా మనుషులపై కూడా దాడి చేసే ప్రమాదం ఉందని, పొలాలకు వెళ్లడానికి పశువుల మేతకోసం వాటితో అడవికి వెళ్లాలన్న భయపడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తూప్రాన్ అటవీ ప్రాంతంలో చిరుతపులుల సంచారాన్ని అరికట్టేందుకు బోనులు ఏర్పాటు చేసి రైతులకు పశువులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. గత ఏడాది 2025 నవంబర్ నెల 11వ తేదీ నాడు చేగుంట మండలం గొల్లపల్లి అటవీ ప్రాంతంలో, సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి అటవీ ప్రాంతంలలో ప్రజలకు కనిపించిన చిరుత తెల్లారే సరికి గొడుగుపల్లి అటవీ ప్రాంతంలో సుమారు 10 సంవత్సరాల చిరుత మరణించడం పట్ల ప్రజలందరూ అటవీ శాఖ అధికారులపై ఎన్నో విమర్శలు చేసినప్పటికీ అధికారుల తీరు మార్చుకోవడం లేదన్నారు. పదేపదే చిరుతల దాడి చేయడం తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ తండాలో రాజు అనే రైతు లేగ దూడపై మంగళవారం తెల్లవారు జామున దాడి చేయడం పట్ల ప్రజలు అటవీశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.